PRGI NO: APTEL/26/A1204

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper

విజయవాడ,హైదరాబాద్ సంపుటి 01 సంచిక 59 ఎడిటర్ : కలిదిండి రఘురామ రాజు బుధవారం 03జూన్ 2026 వెల -3 పేజీలు -8

## తెలుగు జాతి ఎప్పుడూ ఒక్కటే: తెలంగాణ ఆవిర్భావ 12వ ఆవిర్భావ దినోత్సవం చంద్రబాబు

రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీ పడాలన్న చంద్రబాబు

హైదరాబాద్, అమరావతి ప్రపంచంలోనే అత్యుత్తమ నగరాలుగా ఎదగాలని ఆకాంక్ష

రెండు రాష్ట్రాలు కలిసికట్టుగా పని చేయాలని పిలుపు

తెలంగాణ

# తెలంగాణ ఏమైనా మీ అయ్య జాగీరా? రావొద్దనడానికి మీరెవరు- పవన్ కల్యాణ్ ఫైర్

## తెలంగాణలో ఇకపై జనసేన పోటీ చేస్తుందని పవన్ ప్రకటన

బెదిరింపులకు, హెచ్చరికలకు -భయపడే ప్రసక్తే లేదని స్పష్టీకరణ

చెరువు కబ్జా ఆరోపణలపై సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్

తాను తెలంగాణకు వ్యతిరేకం కాదని, -విభజన తీరునే తప్పుపట్టానని వెల్లడి

అధికారంపై ఆశ లేదు, సమాజంలో -మార్పు మాత్రమే లక్ష్యమని ఉద్ఘాటన



## నేటి నుంచి అమల్లోకి తెలంగాణ న్యాయవాదుల రక్షణ చట్టం

తెలంగాణలో అమల్లోకి వచ్చిన అడ్వకేట్ల పరిరక్షణ చట్టం-2026

మంగళవారం నుంచి అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

వృత్తిపరమైన విధుల్లో న్యాయవాదులకు రక్షణ కల్పించడమే లక్ష్యం

న్యాయవాది మొయిజుద్దీన్ హత్య జరిగిన కొద్ది రోజులకే చట్టం అమలు



## రష్యా చేరుకున్న ఏపీ మంత్రి నారా లోకేష్

పెట్టుబడుల కోసం రష్యా పర్యటనకు వెళ్లిన మంత్రి నారా లోకేష్

మాస్కోలో ఘనస్వాగతం పలికిన ఎన్నారైలు, ఎంబసీ అధికారులు

ఆరు రోజుల పాటు కొనసాగనున్న పర్యటన

సెయింట్ పీటర్స్‌బర్గ్ అంతర్జాతీయ ఆర్థిక సదస్సులో పాల్గొననున్న లోకేష్

పారిశ్రామికవేత్తలతో భేటీ అయి ఏపీకి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యం

రష్యా



## పవన్ కళ్యాణ్ ఇంటి వద్ద ఉద్రిక్తత.. భారీగా పోలీసుల మోహరింపు

హైదరాబాద్‌లో జనసేన సభకు పోలీసుల అనుమతి నిరాకరణ

గచ్చిబౌలిలో జరగాల్సిన కార్యక్రమానికి శాంతిభద్రతల కారణాలు

అనుమతి కోరుతూ జనసేన వేసిన పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

పవన్ కళ్యాణ్ ఇంటి వద్ద భారీగా మోహరించిన పోలీసులు

నివాసం వద్దకు చేరుకున్న కార్యకర్తలను అడ్డుకోవడంతో ఉద్రిక్తత

హైదరాబాద్



## లాటరైట్‌కు 'సేవింగ్ క్లాజ్' ఇవ్వండి... కిషన్ రెడ్డికి చంద్రబాబు లేఖ

లాటరైట్ వర్గీకరణ మార్పుపై కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ

కొత్త నిబంధనలతో ఏపీలో 402 గనుల లీజుల ప్రక్రియ నిలిపివేత

పాత దరఖాస్తులకు 'సేవింగ్ క్లాజ్' కింద రెండేళ్ల వెసులుబాటుకు విజ్ఞప్తి

పరిశ్రమలకు ముడిసరుకు, ఉపాధి నిలబెట్టాలని లేఖలో స్పష్టీకరణ

అమరావతి

లాటరైట్ ఖనిజం వర్గీకరణలో కేంద్ర ప్రభుత్వం చేసిన మార్పుల వల్ల రాష్ట్రంలో తలెత్తిన ఇబ్బందులను వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర గనుల శాఖామంత్రి కిషన్ రెడ్డికి మంగళవారం లేఖ రాశారు. పెండింగ్‌లో ఉన్న గనుల లీజు దరఖాస్తుల విషయంలో వెసులుబాటు కల్పించాలని ఆయన కోరారు.



## ఆంధ్రా, తెలంగాణ ప్రజల మధ్య కొందరు కావాలనే విద్వేషాలు రెచ్చగొడుతున్నారు ఇది దేశ సమగ్రతకే ప్రమాదం

### ఆ విశ్లేషకుడు చేసిన వ్యాఖ్యలు తప్పు...

ఓ విశ్లేషకుడు అమిత్ షాతో తన భేటీపై తప్పుగా మాట్లాడటంతో వివాదం మొదలైందన్న పవన్

తనకు తెలంగాణ ప్రజలంటే గౌరవం అని వెల్లడి

పాలకులను మాత్రమే తాను వ్యతిరేకిస్తున్నాని స్పష్టీకరణ

పాలకుల తప్పులకు ప్రజలను బాధ్యులను చేయొద్దని హితవు

తెలంగాణ

ఆంధ్రా, తెలంగాణ ప్రజల మధ్య కొందరు కావాలనే విద్వేషాలు రెచ్చగొడుతున్నారని, ఇది దేశ సమగ్రతకే ప్రమాదమని



## నేపాల్ ప్రధాని వ్యాఖ్యలపై భారత్ ఘాటు స్పందన

భారత్-నేపాల్ సరిహద్దు వివాదంలో మూడో దేశం జోక్యం కుదరదని స్పష్టం చేసిన భారత్

ఇది పూర్తిగా ద్వైపాక్షిక అంశమని భారత విదేశాంగ శాఖ వెల్లడి

భారత్, నేపాల్ పరస్పరం భూభాగాలు ఆక్రమించుకున్నాయన్న నేపాల్ ప్రధాని వ్యాఖ్యలు

ద్వైపాక్షిక చర్చలకే కట్టుబడి ఉన్నామని భారత్ స్పష్టీకరణ

భారత్–నేపాల్

భారత్, నేపాల్ మధ్య ఉన్న సరిహద్దు వివాదం పూర్తిగా ద్వైపాక్షిక అంశమని, ఇందులో మూడో దేశం ప్రమేయానికి ఆస్కారమే లేదని భారత్ మరోసారి స్పష్టం చేసింది. ఇరు దేశాల మధ్య ఉన్న సమస్యలను చర్చల ద్వారా, చారిత్రక ఆధారాల ప్రాతిపదికన పరిష్కరించుకోవాలని పేర్కొంది.



నేపాల్ ప్రధాని బాలేంద్ర షా ఇటీవల పార్లమెంటులో చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో భారత్ స్పందించింది. సరిహద్దు సమస్య పరిష్కారానికి భారత్, చైనాలతో మాట్లాడడమే కాకుండా, యూకే ప్రభుత్వంతో కూడా మాట్లాడామని చెప్పారు. యూకే ప్రభుత్వం కూడా దీనిపై దృష్టిసారించాలని కోరుకుంటున్నామని, ఎందుకంటే, భారత్ ను బ్రిటీషర్లు పరిపాలించిన చరిత్రతో ఈ సమస్యకు సంబంధం ఉందని వివరించారు.

అంతేకాకుండా, భారత్ తమ భూభాగంలోకి చొరబడినట్లే, నేపాల్ కూడా కొన్ని ప్రాంతాల్లో భారత భూభాగాలను

## పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగొద్దని మేం చెప్పడం లేదు: మంత్రి పొన్నం ప్రభాకర్

పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్

రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన పవన్ సభ పెట్టడంపై ఆగ్రహం

ఆవిర్భావ దినోత్సవాన పవన్ సభకు అనుమతి నిరాకరించిన పోలీసులు

పవన్ ఒక పెయిడ్ ఆర్టిస్ట్ అంటూ పొన్నం తీవ్ర విమర్శలు

తెలంగాణ

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆ తర్వాతే ఇక్కడ సభలు నిర్వహించుకోవాలని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగడాన్ని మేం ఆపడం లేదని



# తెలంగాణ ఏమైనా మీ అయ్య జాగీరా? రావొద్దనడానికి మీరెవరు- పవన్ కల్యాణ్ ఫైర్

తెలంగాణ గడ్డతో తనకు రాజకీయాలకు అతీతమైన అనుబంధం ఉందని, ఈ ప్రాంతంపై ఎనలేని ప్రేమ ఉందని జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. తనపై కొందరు చేస్తున్న విమర్శలు, బెదిరింపుల నేపథ్యంలో ఆయన మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఘాటుగా స్పందించారు. ఇకపై తెలంగాణలో జరిగే ఎన్నికల్లో జనసేన పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందని సంచలన ప్రకటన చేశారు. ఈ నిర్ణయంతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి తెరలేపారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, “హైదరాబాద్‌లో ఎలా అడుగు పెడతావని, ఇక్కడ నీకేం పని అని కొందరు నన్ను ప్రశ్నిస్తున్నారు. దాడులు చేస్తామని హెచ్చరిస్తున్నారు. తెలంగాణ ఏమైనా వాళ్ల అయ్య జాగీరా? ఇలాంటి బెదిరింపులకు భయపడే వ్యక్తిని నేను కాదు,“ అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో తనను తిరగనివ్వబోమని బెదిరించినప్పుడు, తన ‘వారాహి‘ వాహనానికి అనుమతులు ఇచ్చి అండగా నిలబడింది తెలంగాణ సమాజమేనని ఆయన గుర్తుచేశారు. జనసేన పార్టీ పుట్టిందే తెలంగాణ నడిబొడ్డున అని, ఈ గడ్డ రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత తనకు ఉందని స్పష్టం చేశారు.

విభజన తీరునే వ్యతిరేకించాను

తాను ఎన్నడూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకం కాదని పవన్ కల్యాణ్ మరోసారి స్పష్టం చేశారు. “రాష్ట్రాన్ని విభజించిన తీరును మాత్రమే నేను వ్యతిరేకించాను. పార్లమెంట్ తలుపులు మూసి, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించడాన్ని తప్పుపట్టాను. అంతేగానీ, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేను ఎప్పుడూ గౌరవించాను. సామాజిక తెలంగాణ రావాలన్నదే నా ఆకాంక్ష“ అని వివరించారు. ఒక విశ్లేషకుడు చేసిన వ్యాఖ్యలతో మొదలైన వివాదాన్ని పట్టుకుని, ప్రెస్ క్లబ్‌లో సమావేశాలు పెట్టి మరీ తనను తిట్టే స్థాయికి కొందరు దిగజారారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్

తనపై వస్తున్న భూకబ్జా ఆరోపణలపైనా పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. “హైదరాబాద్‌లో నేను ఒక చెరువును కబ్జా చేశానని ఆరోపిస్తున్నారు. నేను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నా. ఆ భూమిని పరిశీలించండి. నేను కబ్జా చేశానని నిరూపణ అయితే, ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకోవచ్చు. నాపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవచ్చు“ అని బహిరంగ సవాల్ విసిరారు. తనకు అధికారం మీద ఆశ లేదని, ఏపీలోనే తాను అధికారాన్ని ఆశించలేదని, అలాంటిది తెలంగాణలో ఎందుకు ఆశిస్తానని ప్రశ్నించారు. వ్యవస్థలో మార్పు తీసుకురావడమే తన ఏకైక లక్ష్యమని పునరుద్ఘాటించారు.

క్షేత్రస్థాయిలోకి జనసేన.. ఇక పోటీయే

తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయాలని క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తలు ఎప్పటినుంచో కోరుతున్నారని పవన్ తెలిపారు. “ఇన్నాళ్లూ ఓపిక పట్టాం. ఇకపై ఊరుకునేది లేదు. నేనే స్వయంగా తెలంగాణ అంతటా పర్యటిస్తాను. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుంది. ఎవరు ఏం చేసుకుంటారో చూసుకోండి“ అంటూ తన రాజకీయ ప్రత్యర్థులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. తనను విమర్శిస్తున్న నాయకులు కనీసం ఆదిలాబాద్ అడవుల్లో కూడా పర్యటించి ఉండరని, తనకు తెలంగాణలోని ప్రతి మూల తెలుసని ఆయన అన్నారు. ఈ ప్రకటనతో తెలంగాణ రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# రష్యా చేరుకున్న ఏపీ మంత్రి నారా లోకేష్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ రష్యా పర్యటనకు వెళ్లారు. ఆరు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా ఆయన మంగళవారం రష్యా రాజధాని మాస్కో చేరుకున్నారు.

మాస్కో విమానాశ్రయంలో లోకేష్‌కు భారత రాయబార కార్యాలయ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ నిఖిలేశ్ గిరి, స్థానిక ఆంధ్ర ప్రవాస భారతీయులు (ఎన్నారైలు) ఘన స్వాగతం పలికారు. ఆయన జూన్ 7 వరకు రష్యాలోనే పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ప్రధానంగా ఆయన సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో జరిగే అంతర్జాతీయ ఆర్థిక వేదిక (స్పీ×జుఫీ 2026) సదస్సులో పాల్గొననున్నారు. ఇది రష్యాలో జరిగే కీలకమైన అంతర్జాతీయ వాణిజ్య, పెట్టుబడుల సదస్సు. ఈ వేదికపై లోకేష్ ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులతో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ, మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక రంగాల్లో ఉన్న అవకాశాలను వివరించనున్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విదేశీ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడమే లక్ష్యంగా చేపడుతున్న చర్యల్లో ఈ పర్యటన ఒక భాగమని తెలుస్తోంది. పర్యటనకు సంబంధించిన మరిన్ని వివరాలు సదస్సు జరుగుతున్న కొద్దీ వెల్లడయ్యే అవకాశం ఉంది.

## పవన్ కల్యాణ్ ఇంటి వద్ద ఉద్రిక్తత.. భారీగా పోలీసుల మోహరింపు

హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ నివాసం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జనసేన పార్టీ తలపెట్టిన సభకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో, పవన్ తన ఇంటి వద్ద ప్రెస్ మీట్ నిర్వహిస్తారని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆయన ఇంటి వద్దకు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు చేరుకోవడంతో పోలీసులు భారీగా మోహరించి వారిని అడ్డుకున్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 2న గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్‌లో తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ పేరిట ఓ కార్యక్రమం నిర్వహించాలని జనసేన పార్టీ నిర్ణయించింది. సుమారు 2,000 మందితో నిర్వహించే ఈ ఇండోర్ సమావేశానికి అనుమతి ఇవ్వాలని పోలీసులను కోరింది.

అయితే, శాంతిభద్రతల సమస్యలు, ట్రాఫిక్ అంతరాయం, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల వంటి కారణాలను చూపుతూ సైబరాబాద్ పోలీసులు ఈ సభకు అనుమతి నిరాకరించారు. పోలీసుల నిర్ణయాన్ని సవాలు చేస్తూ జనసేన పార్టీ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా, అక్కడ కూడా చుక్కెదురైంది. మంగళవారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం జనసేన పిటిషన్‌ను కొట్టివేసింది.

దీంతో పవన్ కల్యాణ్ తన నివాసం నుంచే సాయంత్రం 4:30 నుంచి 5:30 గంటల మధ్య మీడియా, పార్టీ నేతలతో మాట్లాడతానని ప్రకటించారు. ఈ సమాచారంతో కార్యకర్తలు జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసానికి తరలిరాగా, పోలీసులు వారిని నిలువరించారు. దీంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కార్యకర్తలు ఆందోళనకు దిగడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది.

# కిషన్ రెడ్డికి చంద్రబాబు లేఖ

లాటరైట్‌లో అల్యూమినియం శాతం 20 లేదా అంతకంటే ఎక్కువ ఉంటే, దాన్ని ఉప ఖనిజంగా కాకుండా బాక్సైట్‌గా (మేజర్ మినరల్) పరిగణించాలని కేంద్రం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో ఏపీలో గనుల లీజుల ప్రక్రియ పూర్తిగా స్తంభించిపోయిందని చంద్రబాబు తన లేఖలో పేర్కొన్నారు. కేంద్రం తెచ్చిన కొత్త నిబంధనల వల్ల, మైనర్ మినరల్ కింద ప్రాసెస్ చేస్తున్న 402 గనుల లీజు దరఖాస్తులను రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేసినట్లు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. నిలిచిపోయిన వాటిలో 19 లెటర్ ఆఫ్ ఇంటెంట్, 113 ప్రభుత్వ భూములు, 255 అటవీ భూములు, 15 పట్టా భూములకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయని వివరించారు.

పాత నిబంధనల ప్రకారమే వందలాది మంది దరఖాస్తుదారులు అప్లికేషన్ ఫీజులు, భూముల కొనుగోళ్లు, అటవీ అనుమతుల కోసం ఇప్పటికే కోట్లాది రూపాయలు ఖర్చు చేశారని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. గతంలో మైకా, క్వార్ట్జ్, బొరైట్స్ వంటి ఖనిజాలను మైనర్ నుంచి మేజర్ కేటగిరీకి మార్చినప్పుడు కేంద్రం ‘సేవింగ్ క్లాజ్‘ ఇచ్చిందని గుర్తుచేశారు. అదే తరహాలో లాటరైట్ ఖనిజానికి కూడా సేవింగ్ క్లాజ్ వర్తింపజేసి, పెండింగ్‌లో ఉన్న 402 దరఖాస్తులను పాత నిబంధనల ప్రకారమే ప్రాసెస్ చేయడానికి రెండేళ్ల పాటు వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సడలింపు ఇస్తే దరఖాస్తుదారులకు ఆర్థిక నష్టం జరగదని, న్యాయపరమైన వివాదాలు నివారించవచ్చని తెలిపారు. సేవింగ్ క్లాజ్ అమలు చేస్తే సిమెంట్, ఐరన్ ఓర్, రోడ్డు నిర్మాణ పరిశ్రమలకు ముడిసరుకు కొరత లేకుండా ఉపాధి అవకాశాలు నిలబడతాయని చంద్రబాబు తన లేఖలో స్పష్టం చేశారు.

# ఆంధ్రా, తెలంగాణ ప్రజల మధ్య కొందరు కావాలనే విద్వేషాలు రెచ్చగొడుతున్నారు

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. పాలకుల తప్పులకు ప్రజలను బాధ్యుల్ని చేయడం సరికాదని, తాను ఎప్పుడూ తెలంగాణ ప్రజలను గౌరవిస్తానని స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యల విషయంలో ఇటీవల తనపై జరుగుతున్న దుష్ప్రచారం పట్ల తీవ్రంగా స్పందించారు.

“అసలు ఈ గొడవ ఎందుకు, ఎక్కడ మొదలైందంటే... నేను గౌరవించే ఓ రాజకీయ విశ్లేషకుడు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారితో నా భేటీ గురించి మీడియాలో తప్పుడు వ్యాఖ్యలు చేశారు. నేను, అమిత్ షా గారు మాట్లాడుకున్న విషయాలు ఆయన విన్నట్టుగా అబద్ధాలు చెప్పారు. దానిని నేను ఖండించడంతోనే ఈ వివాదం మొదలైంది.

నేను వాస్తవాలు చెప్పగానే నాపై తిట్ల దండకం మొదలుపెట్టారు. దానికి ప్రతిగా మా జనసైనికులు కొన్ని కేసులు పెట్టారని తెలిసింది. కానీ, వాటన్నింటినీ వదిలేయమని నేను స్పష్టంగా చెప్పాను. అయినా ప్రెస్‌క్లబ్‌లో మళ్లీ నన్ను తిడుతూ, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. నా మీద తెలంగాణ వ్యతిరేకి అనే ముద్ర వేయాలని చూస్తున్నారు. తెలంగాణ ఏర్పడి 12 ఏళ్లయినా, ఇప్పటికీ ఉపాధి లేకపోయినా, పరిశ్రమలు రాకపోయినా దానికి ఆంధ్రులే కారణమంటూ నిందించడం ఎంతవరకు సబబు? ప్రతిదానికీ పవన్ కల్యాణే కారణమని, ఆంధ్రులే కారణమని అంటే ఇక్కడికి పెట్టుబడులు ఎలా వస్తాయి? ప్రజలు ఎలా వస్తారు? తెలంగాణ ప్రజలు ఈ విషయాన్ని గ్రహించాలి.

ఒకప్పుడు మద్రాసులో ఉన్న తెలుగు చిత్ర పరిశ్రమను, నాటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి గారు ఎంతో ముందుచూపుతో హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. 50 ఏళ్లు కలిసి ఉన్న రాజధాని ఇది. అలాంటిది ఇప్పుడు కొంతమంది నాయకులు ఇక్కడికి రాకూడదంటున్నారు. నేను మొదటి నుంచీ చెబుతున్నాను... ప్రజలు వేరు, పాలకులు వేరు. తెలంగాణకు అన్యాయం చేసిన పాలకులను శిక్షించండి, అందులో పవన్ కల్యాణ్ ఉన్నా ఉరి తీయండి. అంతేగానీ, పాలకుల కోసం ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించవద్దు.

ఈ ప్రాంతీయ ద్వేషం దేశానికి మంచిది కాదు. రేపు సూరత్‌లో తెలుగువారిని ఉండొద్దని గుజరాతీలు, నాందేడ్‌లో మన వారిని ఉండొద్దని మహారాష్ట్రీయులు అంటే దేశం నిలబడుతుందా? మనమంతా భారతీయులం అనే విషయాన్ని మర్చిపోవద్దు. తెలంగాణ కూడా భారత్ లో అంతర్భాగమే“ అని పవన్ స్పష్టం చేశారు.

# పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగొద్దని మేం చెప్పడం లేదు: మంత్రి పొన్నం

పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజే హైదరాబాద్‌లో సభ పెట్టాలనుకోవడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ‘నవ నిర్మాణ సంకల్ప సభ‘ నిర్వహించాలని పవన్ కల్యాణ్ మొదట భావించారు. అయితే, శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు భారీ సభకు అనుమతి నిరాకరించారు. దీంతో జనసేనాని జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ పరిణామాలపై హుస్నాబాద్‌లో సోమవారం మీడియాతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్, పవన్ కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. “గతంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఇక్కడి ప్రజల ఆత్మగౌరవాన్ని పవన్ దెబ్బతీశారు. అలాంటి వ్యక్తి, తెలంగాణకు ఎంతో భావోద్వేగమైన ఆవిర్భావ దినోత్సవాన సభ ఎలా పెడతారు?“ అని ప్రశ్నించారు. పవన్‌ను ‘పెయిడ్ ఆర్టిస్ట్‘గా అభివర్ణించిన పొన్నం, ఆయన పర్యటన వెనుక బీజేపీ వంటి ఇతర పార్టీల అజెండా ఏమైనా ఉందా అని అనుమానం వ్యక్తం చేశారు.

నాలుగు నెలల క్రితం పవన్ తెలంగాణకు వచ్చినప్పుడు ప్రభుత్వం ఆయనకు ప్రోటోకాల్ ఇచ్చి స్వాగతించిందని గుర్తుచేశారు. ఆయన రాష్ట్రానికి రావడాన్ని ఎవరూ అడ్డుకోరని, కానీ తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యవహరించవద్దని హెచ్చరించారు. దివంగత ప్రజా గాయకుడు గద్దర్‌కు సంబంధించిన వ్యాఖ్యలను కూడా ప్రస్తావిస్తూ పవన్ క్షమాపణ చెప్పాలని పొన్నం డిమాండ్ చేశారు.

ఏపీ ప్రజలను తెలంగాణ స్వాగతిస్తుందని మంత్రి అన్నారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామని, తెలంగాణలో తిరగవచ్చని స్పష్టం చేశారు. తెలంగాణలో ఏపీ ప్రజలకు ఏం పని అని తాము అనడం లేదని వ్యాఖ్యానించారు. కానీ తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతినే చర్యలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. బీజేపీ లేదా బీఆర్ఎస్ నుంచి చిట్టీలు వస్తున్నాయా అని నిలదీశారు.

## నేపాల్ ప్రధాని వ్యాఖ్యలపై భారత్ ఘాటు స్పందన

ఆక్రమించుకుందని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ వ్యాఖ్యలు నేపాల్ పార్లమెంటులో తీవ్ర దుమారం రేపాయి. ప్రభుత్వ వైఖరిని బలహీనపరిచారంటూ ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేశాయి. దీంతో నేపాల్ విదేశాంగ శాఖ వెంటనే రంగంలోకి దిగి వివరణ ఇచ్చింది. ప్రధాని వ్యాఖ్యలు సరిహద్దులోని ‘దస్‌గజ‘ (నో–మ్యాన్స్ ల్యాండ్) ప్రాంతంలో ఇరు దేశాల పౌరుల భూ వినియోగానికి సంబంధించినవని, అధికారిక ప్రాదేశిక వాదనలకు కాదని పేర్కొంది. లిపులేఖ్, కాలాపానీ, లింపియాధురా విషయంలో తమ అధికారిక వైఖరిలో ఎలాంటి మార్పు లేదని, ద్వైపాక్షిక చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించుకుంటామని స్పష్టం చేసింది.

1816 నాటి సుగౌలీ ఒప్పందం ప్రకారం కాలాపానీ, లిపులేఖ్, లింపియాధురా తమవేనని నేపాల్ వాదిస్తుండగా, ఆ ప్రాంతాలు ఉత్తరాఖండ్‌లో భాగమని భారత్ పేర్కొంటోంది. తాజాగా నేపాల్ ప్రధాని వ్యాఖ్యలపై స్పందించిన భారత్, ఏ దేశం మధ్యవర్తిత్వాన్నయినా తిరస్కరిస్తూ, ఇది కేవలం రెండు దేశాల మధ్య పరిష్కారం కావాల్సిన అంశమని తేల్చిచెప్పింది.

## నేటి నుంచి అమల్లోకి తెలంగాణ న్యాయవాదుల రక్షణ చట్టం

తెలంగాణ

తెలంగాణలో న్యాయవాదుల భద్రతకు భరోసా కల్పిస్తూ రూపొందించిన ‘అడ్వకేట్ల పరిరక్షణ చట్టం–2026‘ మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేస్తూ అధికారికంగా నోటిఫై చేసింది. ఈ మేరకు రాష్ట్ర న్యాయశాఖ జీఓ నెం.41ను జారీ చేసింది.

వృత్తిపరమైన విధుల్లో ఉన్న న్యాయవాదులపై దాడులు, వేధింపులు పెరుగుతున్న నేపథ్యంలో వారి రక్షణ కోసం ప్రభుత్వం ఈ ఏడాది మార్చిలో అసెంబ్లీలో ‘తెలంగాణ అడ్వకేట్ల పరిరక్షణ బిల్లు–2026‘ను ఆమోదించింది. గవర్నర్ ఆమోదం పొందిన ఈ చట్టం ఇప్పుడు అమల్లోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం న్యాయవాదులకు పోలీస్ రక్షణ, తప్పుడు కేసుల నుంచి భద్రత, వేధింపులపై ఫిర్యాదుల కోసం ప్రత్యేక యంత్రాంగం, బెదిరింపుల నుంచి రక్షణ వంటివి కల్పిస్తారు.

ఇటీవల హైకోర్టు న్యాయవాది ఖాజా మొయిజుద్దీన్ హైదరాబాద్‌లో దారుణ హత్యకు గురైన కొద్దిరోజులకే ఈ చట్టం అమలులోకి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. మే 23న మసాబ్ ట్యాంక్‌లోని తన ఇంటి వద్ద మొయిజుద్దీన్‌ను ఒక కారుతో ఉద్దేశపూర్వకంగా ఢీకొట్టడంతో ఆయన మరణించారు. ఈ కేసులో కాంగ్రెస్ నేత ముజాహిద్ ఆలం ఖాన్, అతని తండ్రి సహా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వక్ఫ్ ఆస్తుల వివాదమే ఈ హత్యకు కారణమని, రూ.15 లక్షల సుపారీ ఇచ్చి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది.

ఈ చట్టం న్యాయవాదుల ఆత్మవిశ్వాసాన్ని పెంచి, వారు నిర్భయంగా విధులు నిర్వర్తించడానికి దోహదపడుతుందని శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు గతంలో తెలిపారు. కర్ణాటక, రాజస్థాన్ తర్వాత దేశంలో ఇలాంటి చట్టాన్ని తీసుకొచ్చిన మూడో రాష్ట్రం తెలంగాణ కావడం విశేషం.

## సినిమా

# ‘పెద్ది‘ ఈవెంట్‌లో కలకలం.. రామ్ చరణ్ అభిమాని అత్యుత్సాహంతో ఉలిక్కిపడిన జాన్వీ!

‘పెద్ది‘ సినిమా ప్రమోషన్స్‌లో నటి జాన్వీ కపూర్‌కు చేదు అనుభవం
రామ్ చరణ్‌ను కలిసేందుకు దూసుకొచ్చిన అభిమాని
బ్యాలెన్స్ కోల్పోయి జాన్వీ కూర్చున్న సోఫాపై పడటంతో భయపడ్డ నటి
వెంటనే స్పందించి అభిమానిని పక్కకు తీసుకెళ్లిన భద్రతా సిబ్బంది
తర్వాత అదే అభిమానిని ప్రత్యేకంగా కలుసుకున్న రామ్ చరణ్



మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ జంటగా నటించిన చిత్రం ‘పెద్ది‘. ఈ సినిమా ప్రవెూషనల్ ఈవెంట్‌లో ఒక ఊహించని ఘటన చోటుచేసుకుంది. ఓ అభిమాని అత్యుత్సాహం ప్రదర్శించడంతో నటి జాన్వీ కపూర్ భయంతో ఉలిక్కిపడ్డారు. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

అసలేం జరిగిందంటే..!

విజయవాడలో జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో రామ్ చరణ్, జాన్వీ వేదికపై పక్కపక్కనే కూర్చుని ఉండగా.. ఓ అభిమాని ఆయన్ను కలిసేందుకు వేదికపైకి దూసుకొచ్చాడు. ఈ క్రమంలో బ్యాలెన్స్ కోల్పోయిన ఆ అభిమాని, జాన్వీ కూర్చున్న సోఫా హ్యాండిల్‌పై పడిపోయాడు. దీంతో ఆమె ఒక్కసారిగా భయపడిపోయింది. వెంటనే అప్రమత్తమైన రామ్ చరణ్ వ్యక్తిగత భద్రతా సిబ్బంది కెవిన్ కుంటా.. ఆ అభిమానిని అక్కడి నుంచి పక్కకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై నెటిజన్లు స్పందిస్తూ.. ‘ఇంటర్నేషనల్ లెవెల్ సెక్యూరిటీ‘ అంటూ భద్రతా సిబ్బందిని ప్రశంసిస్తున్నారు.

అయితే, ఈవెంట్ ముగిసిన తర్వాత రామ్ చరణ్ అదే అభిమానిని ప్రత్యేకంగా పిలిపించి మాట్లాడారు. ఈ భేటీలో ఆ అభిమాని చరణ్‌కు కృతజ్ఞతలు చెప్పి, ఆయన పాదాలకు నమస్కరించాడు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన ‘పెద్ది‘ చిత్రంలో శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషించారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమా రేపు (జూన్ 4న) ప్రేక్షకుల ముందుకు రానుంది.

# నీటి తొట్టెలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి ,(కింగ్ )

పశువులు, పక్షుల దాహార్తి తీర్చేందుకు నీటి తొట్టెలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం సాయంత్రం 36వ డివిజన్ పరిధిలోని అనంతవీధి జంక్షన్ లో జనసేన నాయకులు జేకే రాయల్ ఏర్పాటు చేసిన నీటి తొట్టెలను స్థానికులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అందించారు. తొట్టెల్లో నీటిని స్వయంగా ఎమ్మెల్యే నింపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంతో సహృదయంతో పేదలకు










సొంత నిధులు అందిస్తూ అండగా నిలిచి ఆదర్శ రాజకీయాలు చేస్తున్నారని ఆయన చెప్పారు. జనసైనికులు సేవాభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కుడితి సుబ్రమణ్యం, పొన్నాల చంద్ర, సీకే రేవతి, సీకే రవి,కోదండ రెడ్డి, ఆర్కాట్ కృష్ణప్రసాద్, ఆముదాల వెంకటేష్, లచ్చి రాయల్, పోటుకూరి ఆనంద్, కట్టా రామకృష్ణా, శాంతి యాదవ్, చరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హరిత లక్ష్య సాధనకు ముందడుగు వేద్దాం..

- మొక్కలు నాటే కార్యక్రమాలను విస్తృతంగా చేపడదాం
- ప్రతి శాఖా ప్రత్యేక ప్రణాళికను రూపొందించాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ఎన్‌టీఆర్ జిల్లా ,(కింగ్ )



రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా 2047 నాటికి హరిత విస్తీర్ణాన్ని 50 శాతానికి పెంచేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో సమష్టిగా ముందడుగు వేయాల్సిన అవసరముందని.. జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం వర్చువల్‌గా అటవీ, డ్వామా, వ్యవసాయం, ఉద్యాన, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల భూములు, సంస్థల భూములు, రహదారులు, రైల్వే లైన్లు, కాలువల వెంట మొక్కల పెంపకానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఇందుకు ప్రతి శాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టిపెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పనుల అమలును వేగవంతం చేయాలని సూచించారు. దాదాపు 40 లక్షల మొక్కలను సమీకరించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన నర్సరీల సామర్థ్యాన్ని పెంచడం, అవసరమైన మొక్కల రకాలను ముందుగానే గుర్తించడం, సరఫరా వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించడం వంటి అంశాలపై సమగ్ర ప్రణాళిక అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయిలో పనుల అమలును వేగవంతం చేయాలని, అన్ని శాఖల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ, పచ్చదనం పెంపు ఉద్యమాన్ని ఒక సామూహిక ఉద్యమంగా మార్చాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.

సమావేశంలో జిల్లా అటవీ అధికారి జి.సతీష్, డ్వామా పీడీ ఎ.రాము, డీపీవో పి.లావణ్యకుమారి, డీఈవో ఎల్.చంద్రకళ, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ పురోగతికి జనగణనలో కచ్చితత్వం కీలకం

## - క్షేత్రస్థాయి కార్యకలాపాలను తనిఖీ చేసిన కలెక్టర్ లక్ష్మీశ

ఎన్‌టీఆర్ జిల్లా, ,(కింగ్ )



సమాజ అభివృద్ధి కోసం జనగణన (సెన్సస్)లో కచ్చితత్వం అత్యంత ముఖ్యమని.. అందుకే దోష రహిత డేటా సేకరణకు ప్రాధాన్యమిస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం జి.కొండూరు మండలం, మునగపాడులో కలెక్టర్ లక్ష్మీశ పర్యటించి జనగణన 2027కు సంబంధించి ఇళ్ల జాబితా, ఇళ్ల గణన (హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్) దశ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సెన్సస్-2027 కార్యక్రమం గతం కంటే భిన్నంగా పూర్తి డిజిటల్ విధానంలో నిర్వహించడం జరుగుతోందని.. కీలక దశ అయిన హౌస్ లిస్టింగ్, హౌస్ సెన్సస్ ను అత్యంత పారదర్శకత, జవాబుదారీతనంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విస్తృత ప్రజాభాగస్వామ్యంతోనే జనగణన ప్రక్రియ విజయవంతమవుతుందని.. జనగణన సిబ్బంది ఇంటింటికీ వెళ్లే సమయంలో ప్రజలు సరైన, పూర్తి వివరాలను తప్పనిసరిగా అందించాలని విజ్ఞప్తి చేశారు. జనగణన ద్వారా సేకరించే గణాంకాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి, విద్య, వైద్యం, ఉపాధి, గృహ నిర్మాణం తదితర రంగాల్లో భవిష్యత్ కార్యాచరణకు ఎంతో ఉపయోగపడతాయని కలెక్టర్ వివరించారు. ఈ విషయాన్ని గుర్తుంచుకొని క్షేత్రస్థాయిలో సిబ్బంది నిబద్ధతతో పనిచేసి నాణ్యమైన డేటా సేకరణకు కృషి చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# యువశక్తికి కొత్త నిర్వచనం... యూత్ టైం బ్యాంక్

## - జీజీహెచ్‌లో 73వ రోజు సేవలను పరిశీలించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ ,(కింగ్ )



విజయవాడ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జీజీహెచ్)లో వినూత్నంగా అమలు చేస్తున్న యూత్ టైం బ్యాంక్ కార్యక్రమం యువత సేవాభావానికి కొత్త దిశను చూపుతోందని డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమం 73వ రోజు కొనసాగుతున్న సేవలను మంగళవారం ఆయన పరిశీలించారు. యూత్ టైం బ్యాంక్ సేవల్లో భాగంగా దనేకుల ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్ విద్యార్థులు, వాసవ్య మహిళా మండలి వాలంటీర్లు పాల్గొనగా వారు అందిస్తున్న సేవలపై ఆనందం వ్యక్తం చేశారు. రోగులు, వారి సహాయకులకు మార్గదర్శనం చేయడం, అవసరమైన సమాచారం అందించడం, ఆసుపత్రిలో సేవలను సులభతరం చేయడంలో యువత చురుకుగా పాల్గొనడంపై సంతృప్తి వ్యక్తం చేశారు

# జేఈఈ అడ్వాన్స్ డ్ విజేతలను ఘనంగా సత్కరించిన ఆకాష్

## వైజాగ్ నుండి 22 మంది విద్యార్థులు జె ఈ ఈ అడ్వాన్స్డ్ 2026లో అర్హత సాధించారు; -బేత సాయి ఆశిక్ ఆల్ ఇండియా 275 సాధించారు

విశాఖపట్నం,(కింగ్ )

.దేశంలోనే అత్యంత పోటీతత్వంతో కూడిన ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలలో ఒకటైన జేఈఈ అడ్వాన్స్డ్ 2026లో తమ విద్యార్థులు సాధించిన అసాధారణ ప్రతిభను భారతదేశంలోని ప్రముఖ టెస్ట్ ప్రిపరేషన్ సంస్థ అయిన ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ూజుూ) గర్వంగా ప్రకటించింది. వైజాగ్ రీజియన్ నుండి మొత్తం 22 మంది విద్యార్థులు జె ఈ ఈ అడ్వాన్స్డ్ 2026లో విజయవంతంగా అర్హత సాధించారు. ఇది వారి కృషి, పట్టుదల మరియు విద్యా నైపుణ్యం పట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఏ ఈ ఎస్ ఎల్ యొక్క నిర్మాణాత్మక అభ్యాస వ్యవస్థ, అనుభవజ్ఞులైన అధ్యాపకులు మరియు పరీక్ష తయారీకి విద్యార్థి-కేంద్రీకృత విధానం యొక్క ప్రభావాన్ని కూడా ఈ విజయం తెలియజేస్తుంది. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం డైమండ్ పార్క్ దరి ఓ హోటల్లో ఘనంగా సన్మానం చేశారు.






ఈ సెంటర్ నుండి టాప్ పెర్ఫార్మర్లలో, ఆకాశ్ ఇనిస్టిట్యూట్ వైజాగ్ విద్యార్థులుజె ఈ ఈ అడ్వాన్స్డ్ 2026లో ప్రశంసనీయమైన ప్రతిభ కనబరిచారు. బేత సాయి ఆశిక్ూ×= 275, సునీత్ సేన్ ఏ ఐ ఆర్ 1861, ప్రగడ ఫాల్గుణిమాన్య ఏ ఐ ఆర్ 6964, ప్రవమ్ కుమార్ూ×= 7229, తిరుమారెడ్డి రోషిణి ఏ ఐ ఆర్ 7703, వేమూరి సాయి సందీప్ ఏ ఐ ఆర్ 7824, ప్రవీణ్య సాయి మల్లిపూడిూ×= 11883, హేమంత్ సమ్మంగిూ×= 20036, మాలిశెట్టి షణ్ముఖ వెంకట శ్రీరాజ్ ఏ ఐ ఆర్ 20791, ఖచీఎ అఖిల్ూ×= 20983, కర్ఫా ఆన్షిక ూ×= 23971, నారపతి షణ్ముఖ్ ఆనంద్ సాయిూ×= 25698, వట్టికొల్ల హర్షిత్ూ×= 28238, మరియు +ఞా భవేష్ూ×= 28905 & మరికొందరు ర్యాంకులు సాధించి సంస్థకు మరియు ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు. ఈ విద్యార్థులుూజుూ యొక్క క్లాస్‌రూమ్ ప్రోగ్రామ్‌లో నమోదయ్యారు. ఈ ప్రోగ్రామ్ జీజుజు అడ్వాన్స్డ్ వంటి అత్యంత పోటీ పరీక్షలలో రాణించడానికి అవసరమైన కాన్సెప్చువల్ క్లారిటీ, అనలిటికల్ థింకింగ్ మరియు ప్రాబ్లమ్-సాల్వింగ్ నైపుణ్యాలను పెంపొందించడంపై దృష్టి పెడుతుంది. తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, విద్యార్థులు ఇలా అన్నారు, "మా ప్రిపరేషన్ జర్నీ అంతటా నిరంతర మార్గదర్శకత్వం, విద్యా మద్దతు మరియు మెంటార్‌షిప్ అందించినందుకు ఆకాశ్‌కు మేము కృతజ్ఞులం. స్టడీ మెటీరియల్, క్లాస్‌రూమ్ సెషన్‌లు, మాక్ టెస్ట్‌లు మరియు రెగ్యులర్ అసెస్‌మెంట్‌లు మా కాన్సెప్ట్‌లను బలోపేతం చేయడానికి మరియు మా పనితీరును మెరుగుపరచడానికి సహాయపడ్డాయి. మా ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల మద్దతు లేకుండా ఈ విజయం సాధ్యమయ్యేది కాదు." విద్యార్థుల అద్భుతమైన విజయాన్ని అభినందిస్తూ ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ూజుూ) స్టేట్ అకాడమిక్ హెడ్ ఆర్ వి ఎస్ ఎన్ మూర్తి తెలిపారు. ఈ విజయం పై చీఫ్ అకడమిక్ & బిజినెస్ హెడ్ శ్రీ ధీరజ్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ, బి"జీజుజు అడ్వాన్స్డ్ 2026లో మా విద్యార్థులు సాధించిన అద్భుతమైన ప్రదర్శన పట్ల మేము ఎంతో గర్విస్తున్నాము. వారి విజయం అచంచలమైన అంకితభావం, క్రమశిక్షణతో కూడిన ప్రిపరేషన్ మరియు రాణించాలనే బలమైన కోరిక ఫలితం.ూజుూలో, మేము ప్రతిభను పెంపొందించడానికి మరియు విద్యార్థులు వారి విద్యా ఆకాంక్షలను సాధించేలా సాధికారత కల్పించడానికి కట్టుబడి ఉన్నాము అన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ జేఈఈ హెడ్ ఈశ్వరి ప్రసాద్, టీవీఎస్ఎన్ మూర్తి, బ్రాంచ్ హెడ్ పండా తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ 33వ వార్డులో సీతంరాజు సుధాకర్ జన్మదిన వేడుకలు

## ఘనంగా క్లస్టర్ ఇ. ఇన్చార్జ్ విల్లూరి ఆధ్వర్యంలో

విశాఖపట్నం,(కింగ్ )





జీవీఎంసీ 33వ వార్డులో విశాఖ దక్షిణ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ జన్మదిన వేడుకలను మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు.టిడిపి సీనియర్ నాయకులు, విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ అధినేత విల్లూరి డాక్టర్ చక్రవర్తి , వార్డు క్లస్టర్ ఇన్‌ఛార్జ్ శ్రీమతి విల్లూరి తిరుమల దేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో హాజరైన నాయకులు, కార్యకర్తల కేరింతల మధ్య కేక్ కట్ చేసి సీతంరాజు సుధాకర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం దాదాపు వంద మంది పేద మహిళలకు చీరలు, కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విల్లూరి డాక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ, దక్షిణ నియోజకవర్గంలో అందరికీ తలలో నాలుకలా ఉండే సీతంరాజు సుధాకర్ జన్మదిన వేడుకలను తమ వార్డులో ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. తమకు ఎంతో ఆత్మీయుడైన సీతంరాజు సుధాకర్ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని, ఉన్నత పదవులు అధిరోహించి మరింత పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు బంటుపల్లి సూర్యనారాయణ, కో కష్టర్ బంటుపల్లి శ్రీనివాస్, బలిగిరి వెంకటేశ్వర స్వామివ బోర్డు మెంబర్ మాత లక్ష్మి, నేలమ్మ వేప చెట్టు బోర్డ్ మెంబర్ మధు పాట ధనలక్ష్మి, కో కష్టర్స్, బూత్ ప్రెసిడెంట్ లు, సింగంపల్లి మాధవి, పొట్నూరు మీనాక్షి, ఎల్ కనకదుర్గ, గురుబాని భరత్, గంధ సత్య, అంబాల దేవి, కిల్లో సురేష్, కిలో దివ్య, యమకోటి భూలక్ష్మి, మహిళా సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు మరియు పెక్కుమంది వార్డు మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి

## స్వర్ణ పుష్పర్చన, లక్ష కుంకుమర్చన, ఖడ్గమాల సేవ

విశాఖపట్నం ,(కింగ్ )

విశాఖపట్నం బురుజుపేట నందు వెంచేసియున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి నేడు నిర్వహించిన స్వర్ణ పుష్పర్చన, లక్ష కుంకుమర్చన, ఖడ్గమాల సేవ ఈ యొక్క పూజలలో ఉభయదాతలు, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.





# ఎర్రడ్లవలస నుండి ఎగువ కుమ్మరి వలసకు రోడ్డు నిర్మాణం వేంటనే చేపట్టాలి.



సాలూరు,(కింగ్ )

ఎర్రడ్లవలస నుండి ఎగువ కుమ్మరి వలస రహదారి నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని పెద్దగడ్డ జలాశయం నిర్వాసిత సంఘం నాయకులు దీసరి వసంతరావు. కోరాడ ఈశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా వారు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ పెద్ద గడ్డ జలాశయం లో పూర్తిగా ఇల్లు కోల్పోయి భూములు కోల్పోయి ఆస్తులు కోల్పోయినటువంటి కుమ్మరవలస గ్రామ ప్రజలకు రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రహదారి నిర్మిస్తామని రోడ్డు పనులు ప్రారంభించి మెటల్ రోడ్డు వేశారు ఆ రాలు తేలిపోయి ప్రజలు రాకపోకలకు ఎన్నో కష్టాలు అంతరాయాలు కలిగిన రోడ్డు పూర్తి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే తారు రోడ్డు వేయాలని రాకపోకలకు ప్రయాణికులకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు 2006 సంవత్సరం నిర్వాసితులుగా మారిన కుమ్మరవలస గిరిజనులకి ఇప్పటికి కూడా మౌలిక సదుపాయాలకు నోచుకోలేదని ఇప్పటికైనా పూర్తిస్థాయిలో అధికారులు స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని కోరారు గిరిజనుల పట్ల నిర్వాసితుల పట్ల ఇటువంటి నిర్లక్ష్య ద్వారానే మంచిది కాదని వెంటనే పనులు ప్రారంభించక పోతే పోరాటం ఉధృతం చేస్తామని తెలిపారు .

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్)పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**సమావేశంలో పాల్గొన్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు చోడే పట్టాభిరామ్.**






విశాఖపట్నం.
,(కింగ్ )

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్)పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళగిరి పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో పాల్గొన్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు చోడే పట్టాభిరామ్.

# సింహాచలం దేవస్థాన హుండీల ఆదాయం రూ.2.21 కోట్లు

సింహాచలం ,(కింగ్ )





సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో మంగళవారం నిర్వహించిన హుండీల లెక్కింపులో మొత్తం రూ. 2,21,12,845 ఆదాయం లభించినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకటరావు తెలిపారు.గత నెల 13వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు 20 రోజుల కాలానికి సంబంధించిన హుండీలను ఆలయ ప్రాంగణంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ లెక్కించారు. హుండీల ద్వారా 54 గ్రాములు 800 మిల్లీగ్రాముల బంగారం, 9 కిలోలు 150 గ్రాముల వెండి సమర్పితమయ్యాయి. నగదు రూపంలో రూ. 2,07,57,560 నోట్లు, రూ. 13,55,285 నాణేలు లభించగా, మొత్తం ఆదాయం రూ. 2,21,12,845గా నమోదైంది. సగటున రోజుకు రూ. 11.05 లక్షల ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకటరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా ఎండోమెంట్స్ శాఖ అధికారులు బండారు ప్రసాద్, శ్రీధర్, టెంపుల్ సెక్యూరిటీ ఎస్పీఎఫ్ పోలీసు బలగాల సమక్షంలో, సీసీ కెమెరాల పర్యవేక్షణలో పటిష్ఠ భద్రతా ఏర్పాట్ల మధ్య కౌంటింగ్ ప్రక్రియ చేపట్టారు.కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు కరకదేముడు, మహేష్, సన్యాసిరావు పాల్గొన్నారు. అలాగే డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ, సహాయ కార్యనిర్వహణాధికారులు వాడ్రేవు రమణమూర్తి, పంతం శ్రీనివాస్, పర్యవేక్షణ అధికారులు, ఇంజినీరింగ్ విభాగ అధికారులు, సిబ్బంది, శ్రీహరి సేవా వాలంటీర్లు హుండీల లెక్కింపులో పాల్గొన్నారు.హుండీలలో అమెరికా, యూఏఈ, ఒమాన్, సింగపూర్, కెనడా, కువైట్ తదితర దేశాలకు చెందిన విదేశీ కరెన్సీ కూడా భక్తులు సమర్పించినట్లు అధికారులు తెలిపారు.

# 04 వతేదీన ఎస్ ఐ ఆర్ (ంఆతీ)పై వర్క్ షాప్

కొయ్యూరు,(కింగ్ )



జరగబోయే ఎస్ ఐ ఆర్ (ంఆతీ)పై వర్క్ షాప్ పార్టీ ఆదేశాల మేరకు ఎల్లుండి అనగా 04/06/2026. దిన గురువారము వాయిదా వేయడం జరిగినది తెలుగుదేశం కుటుంబ సభ్యులు అందరూ గమనించవలసిందిగా కోరుచున్నాము గురువారం తేదీ 04/06/2026. దినమున పాడేరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి క్యాంప్ కార్యాలయంలో కుమ్మరపుట్టు నందు పాల్గొనవలసిందిగా కోరుచున్నాము

ఈ కార్యక్రమానికి 5 మండలాల తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జీలు యూనిట్ ఇన్చార్జులు బూత్ కన్వీనర్లు గ్రామ కమిటీ అధ్యక్షులు కుటుంబ సాధికారత సారధులు బి ఎల్ ఏ లు ఎంపీపీలు జడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు మాజీ జడ్పీటీసీలు ఎంపీటీసీలు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు మాజీ సర్పంచులు వివిధ హోదాల్లో ఉన్న చైర్మన్లు పిఏసిఎస్ చైర్మన్ లు వివిధ హోదాల్లో ఉన్న డైరెక్టర్లు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ హాజరు కావలసిందిగా కోరుచున్నాము

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మద్యం తాగి వాహనాలు నడపడం పై ప్రత్యేక తనిఖీలు.టౌన్ సీఐ.

సాలూరు,(కింగ్ )




. పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎస్.వి. మాధవ రెడ్డి, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, సాలూరు టౌన్ పోలీసులు పట్టణ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం మరియు మద్యం తాగి వాహనాలు నడపడం (డ్రింక్ & డ్రైవ్. నివారణకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లు, రహదారులు మరియు ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని గుర్తించేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని ప్రజలకు వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి, కోర్టు ద్వారా రూ.10,000/- వరకు జరిమానా విధించబడుతుందని తెలియజేశారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా, మద్యం సేవించిన తర్వాత వాహనాలు నడపకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సాలూరు టౌన్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# వెన్నుపోటుకు రెండేళ్లు చంద్రబాబు పాలనపై వైఎస్సార్సీపీ నిరసన కార్యక్రమాలు

విశాఖపట్నం,(కింగ్ )



.రెండేళ్లుగా చంద్రబాబు దుర్మార్గ, రాక్షస, అరాచక పాలన పై "వెన్నుపోటుకు రెండేళ్ళు" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం విశాఖపట్నం జిల్లా, మద్దిలపాలెం కృష్ణ కాలేజ్ రోడ్డు లో గల పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు ఆధ్వర్యంలో జరిగింది. రాష్ట్రంలో రెండేళ్లుగా దుర్మార్గ, రాక్షస, అరాచక, మాఫియా, వెన్నుపోటు పాలన కొనసాగుతోందని కేకే రాజు తీవ్ర స్థాయిలో విమర్శించారు. ప్రజలను మోసగిస్తూ అబద్ధాలతో డైవర్షన్ రాజకీయాలు చేస్తున్న ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. జిల్లా వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" పోస్టర్ మరియు బుక్‌లెట్‌ను ఆయన ఆవిష్కరించారు. చంద్రబాబు పాలనలో జరిగిన మోసాలు, ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమాలు జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో నిర్వహించబడతాయని తెలిపారు. ప్రజలు, మేధావులు,ఆలోచనాపరులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. "వెన్నుపోటుకు రెండేళ్లు" బుక్‌లెట్ మరియు పోస్టర్లను క్యూఆర్ కోడ్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ప్రజలు వాటిని చదివి వాస్తవాలను తెలుసుకోవాలని, తమ సూచనలు, సలహాలను కూడా అందించాలని కోరారు.

నిరసన కార్యక్రమాల షెడ్యూల్:

c జూన్ 4: మండల కేంద్రాల్లో నిరసనలు
c జూన్ 8, 9: టౌన్ హాల్ సమావేశాలు
c జూన్ 12: నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు
c పవన్ కళ్యాణ్ ఇచ్చిన బాండ్ పేపర్ల దహనం కార్యక్రమం

వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల ద్వారా ప్రజల ఖాతాల్లో నేరుగా నగదు జమ అయ్యేదని గుర్తు చేశారు. ప్రస్తుతం సంక్షేమ పథకాలు నిలిచిపోయి డ్వాక్రా మహిళలు, విద్యార్థులు, పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆరోగ్యం, విద్య రంగాల్లో ప్రభుత్వ సహాయం గణనీయంగా తగ్గిపోయిందని విమర్శించారు. డ్వాక్రా మహిళలకు గతంలో బ్యాంకు రుణాలు, ఆర్థిక ప్రోత్సాహం లభించగా, ప్రస్తుతం వారి రుణాల పరిమాణం గణనీయంగా తగ్గిపోయిందని అన్నారు. అలాగే మెగా డీఎస్సీ నియామకాలలో అక్రమాలు జరిగాయని, ఎంపికల తర్వాత నిబంధనలు మార్చడం ద్వారా అభ్యర్థులకు అన్యాయం చేశారని ఆరోపించారు. మెగా డీఎస్సీ అంశంపై ప్రశ్నలు వస్తే ఇసుక, బైజూస్ వంటి అంశాలను తెరపైకి తెచ్చి ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని, వైఎస్సార్సీపీ నాయకులపై కేసులు పెట్టి రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు లక్ష్యం సంక్షేమ పాలనను నిరంతరం కొనసాగించడమేనని, టిడ్కో ఇళ్లు, ఆరోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా ప్రజలకు విశేష ప్రయోజనం చేకూరిందని తెలిపారు. ప్రస్తుతం ఆ పథకాలను బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. సంక్షేమ పథకాల బాధితులు, ప్రజలు, మేధావులు, ఆలోచనాపరులు వైఎస్సార్సీపీ చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భారీ సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, మొల్లి అప్పరావు,పి.ఎసి సభ్యులు తిప్పల నాగి రెడ్డి ,మాజీ మంత్రి వర్యులు పసుపులేటి బాలరాజు, మాజీ శాసన సభ్యులు తైనాల విజయ కుమార్ , నియోజకవర్గం పరిశీలకు డాక్టర్ సిఎంఎ జహీర్ అహ్మద్, పెడాడ రమణి కుమారి, జిల్లా పార్టీ పర్యవేక్షకులు గుడిమెట్ల రవి రెడ్డి , పార్టీ నాయుకులు కట్టుమురి సతీష్ , కటారి అనిల్ కుమార్ రాజు, బొల్లవరపు జాన్ వెస్లీ, ఎస్ కే మహంతి, జీలకర్ర నాగేంద్ర, ద్రోణంరాజు శ్రీ వాస్తవా, జి.వి రవి రాజు , సేనాపతి అప్పారావు, అంబటి నాగ వినాయక శైలేష్, సనపల రవీంద్ర భరత్, బోని శివ రామకృష్ణ , బర్కత్ అలీ, దీ. ా. కృష్ణ (ఆల్ఫా కృష్ణ), బొడ్డేటి కిరణ్ కుమార్, నీలపు సర్వేశ్వర రెడ్డి, పాల్గొన్నారు


# సచివాలయం నుండి సీఎం జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం

## పుష్కర ఏర్పాట్ల ప్రాథమిక ప్రణాళికలపై ముఖ్యమంత్రికి వివరించిన జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

## గోదావరి మహా పుష్కరాలు విజయవంతానికి రెవె న్యూ, పోలీస్, జల వనరులు పంచా యితీరాజ్, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులు ఒక బృందంగా పనిచేయాలి

అమలాపురం ,(కింగ్ )

గోదావరి మహా పుష్కరాలు విజయవంతానికి రెవె న్యూ, పోలీస్, జల వనరులు పంచా యితీరాజ్, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులు ఒక బృందంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. మం గళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మం త్రులు శాఖాధిపతులతో రాష్ట్ర సచివాలయం నుండి జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పుష్కరాలు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లకు జాయింట్ కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా వీడియో కాన్ఫ రెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ స్థానిక అధికారుల ఉద్దేశించి మాట్లాడుతూ గోదా వరి మహా పుష్కరాలు 2027 ను ప్రతి ష్టాత్మకంగా నిర్వ హించాలని సూచించారు.ఎభక్తులకు నూతన అనుభూతిని పంచేలా కోనసీ మలో పక్కా ప్రణాళికలతో ఏర్పాట్లు చేయాలన్నారు.ఎరాబోయే 2027 గోదావరి మహా పుష్కరాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతిష్టాత్మకంగా నిర్వహిం చాలని సూచించారు ఈ సందర్భంగా జిల్లాలో పుష్కర ఏర్పాట్ల ప్రాథమిక ప్రణాళికలపై ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ వివరించారు.ఎముందస్తు కార్యాచరణ ప్రణాళికలతో ఘాట్ల నిర్మాణం చేపట్టాల న్నారు.ముఖ్యమంత్రి వారి ఆదేశాల మేరకు కోనసీమ జిల్లాలో పుష్కరాల ఏర్పాట్లు జిల్లా వ్యాప్తంగా ఉన్న గోదావరి తీర ప్రాంతాల్లో భక్తుల రద్దీని అంచనా వేస్తూ పాత ఘాట్ల ఆధునీకరణతో పాటు ము ఖ్యంగా అవసరమైన చోట సరికొత్త పుష్కర ఘాట్లను నిర్మించ బోతున్నామన్నారు. నదీ తీర ప్రాంతాల్లో భద్రతా చర్యలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.మౌలిక వసతు ల కల్పన ఎరవాణా సౌకర్యాలు కల్పన తో పాటుగా పుష్కర ఘాట్ల కు వచ్చే రహదారుల విస్తరణ, మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. భక్తుల వాహ నాల కోసం విశాలమైన పార్కిం గ్ స్థలాలను ఏర్పాటు చేయాల న్నారు.పుష్కరాల సమయంలో పారిశుధ్య నిర్వహణ అత్యంత కీలక మన్నారు ఘాట్ల వద్ద నిరంతర తాగునీటి సరఫరా, తాత్కాలిక శౌచాలయాల నిర్మాణం, ఘాట్ల ను ఎప్పటి కప్పుడు శుభ్రం చేయడానికి ప్రత్యేక సిబ్బందిని నియ మించడం జరుగుతుంద న్నారు.ప్రతి ప్రధాన ఘాట్ వద్ద వైద్య శిబిరాలు, 24 గంటలూ అందుబాటులో ఉ ండేలా అం బులెన్స్ సేవలను సిద్ధం చేయాల్సి ఉ ంటుందన్నారు.ఎకోనసీమ సంస్కృతి ఉట్టిపడేలా కోనసీమ అంటేనే ఆతిథ్యానికి, సంస్కృతికి మారు పేరని ఇక్కడికి వచ్చే కోట్లాది మంది భక్తులకు ఆధ్యాత్మి కతతో పాటుగా హోమ్ స్టే వంటి ఆహ్లా దకరమైన అనుభూతిని పంచేలా ఏర్పాట్లు చేపట్టా లన్నారు లైటింగ్, ఘాట్ల అలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.సమ న్వయంతో ముందుకు సాగుతూ ఎపుష్కరాల విజ యవంతానికి అందరూ సమి ష్టిగా కృషి చేయాలన్నారు ముఖ్యమంత్రి వారి దార్శని కథకు అనుగుణంగా, గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉ ంచుకుని, భక్తుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా జీరో ఎర్రర్ తో 2027 మహా పుష్కరాలను అద్భు తంగా నిర్వహించా లని జిల్లా కలెక్టర్ ఆర్.



మహేష్ కుమార్ సూచించారు.ఎఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోశీ నైదియాదేవి వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారానికి కమిషన్ కట్టుబడి ఉంది

## పెండింగ్ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు

## కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటుకు ప్రతిపాదన

## రెండేళ్లలో అట్రాసిటీ రహిత జిల్లాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## ఎస్సీ కమీషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహర్ స్వీకరించిన దరఖాస్తులు 62

నంద్యాల ,(కింగ్ )

షెడ్యూల్డ్ కులాల ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ పర్యటిస్తోందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్ తెలిపారు. మంగళవారం నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్, కమిషన్ సభ్యులు పాల్గొని షెడ్యూల్డ్ కులాల ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎస్.చిన్నరాముడు, ఎస్సీ



కమిషన్ సభ్యులుహొమేకల బిక్షమ్,హొడా.పి.గౌతం రాజు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం విజయవాడ వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, కమిషన్ స్వయంగా జిల్లాలకు వచ్చి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటోందన్నారు. ప్రజలకు కమిషన్ పర్యటనకు సంబంధించిన సమాచారం చేరవేయడంలో కొంత సమాచార లోపం (కమ్యూనికేషన్ గ్యాప్) ఉన్న విషయాన్ని గుర్తించామని, భవిష్యత్తులో మరింత విస్తృతంగా ప్రజలకు సమాచారం చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నంద్యాల జిల్లాలో ఇతర జిల్లాలతో పోల్చితే అట్రాసిటీ కేసుల సంఖ్య తక్కువగా ఉండడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు. కమిషన్ వద్ద ఉన్న వివరాల ప్రకారం జిల్లాలో మొత్తం 53 అట్రాసిటీ కేసులు పెండింగ్‌లో ఉండగా, వాటిలో 11 కేసులకు ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మిగిలిన 42 కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. జిల్లాలో అట్రాసిటీ కేసుల నియంత్రణలో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేస్తోందని పేర్కొంటూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలను ఛైర్మన్ అభినందించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా, నిందితులకు సకాలంలో శిక్ష పడేలా కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రతిపాదన పంపనున్నట్లు తెలిపారు.

షెడ్యూల్డ్ కులాలపై ఎలాంటి వివక్ష, వేధింపులు, అట్రాసిటీలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించిన ఆయన, రాబోయే రెండేళ్లలో కర్నూలు, నంద్యాల జిల్లాలను "అట్రాసిటీ ఫ్రీ జోన్"లుగా తీర్చిదిద్దేందుకు సమగ్ర కార్యాచరణ అమలు చేయాలని కమిషన్ సంకల్పించిందన్నారు. సమాజంలో శాంతి, సామరస్యం నెలకొని ప్రతి ఒక్కరికీ సమాన న్యాయం అందే వాతావరణం కల్పించడమే కమిషన్ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఛైర్మన్‌కు అందిన వినతులు

1)గడివేముల మండలం బిలకలగూడూరు గ్రామానికి చెందిన జి. రాజు తమ కుటుంబానికి చెందిన 5 ఎకరాల భూమిని జెఎస్డబ్ల్యూ (జీఔ) సిమెంట్ పరిశ్రమకు అప్పగించామని, భూమి ఇచ్చిన సందర్భంగా తమకు సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చిందని తెలిపారు. అయితే, ఇప్పటివరకు ఉ ద్యోగం కల్పించడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని పేర్కొంటూ తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఛైర్మన్‌కు వినతిపత్రం సమర్పించారు.

2)గడివేముల మండలం బిలకలగూడూరు గ్రామానికి చెందిన ఈ. రాజు, సర్వే నెం.260లో తనకు చెందిన ఒక ఎకరం భూమిని జెఎస్డబ్ల్యూ (జీఔ) సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం ఆక్రమించుకుని ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. భూమికి సంబంధించి తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఛైర్మన్‌కు అర్జీ సమర్పించారు.

3)మిడ్తూరు మండలం సంకేసుల గ్రామానికి చెందిన ఎం. జయరాముడు తాను ఎలాంటి ఉద్యోగం లేదా వ్యాపారం చేయడం లేదని, ఆదాయపు పన్ను కూడా చెల్లించడం లేదని తెలిపారు. అయినప్పటికీ హౌస్ మ్యాపింగ్‌లో తాను ఆదాయపు పన్ను చెల్లింపుదారుడిగా నమోదై ఉండటంతో ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందడం లేదని పేర్కొన్నారు. సంబంధిత వివరాలను సరిచేసి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఛైర్మన్‌కు వినతిపత్రం సమర్పించారు.

# బాకీ డబ్బుల వివాదం పై ఘర్షణ

## బైక్ మెకానిక్‌కు తీవ్ర గాయాలు



శ్రీకాకుళం/పాతపట్నం,(కింగ్ )

శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండల కేంద్రంలో బాకీ డబ్బుల విషయంలో తలెత్తిన వివాదం ఘర్షణకు దారి తీసి బైక్ మెకానిక్ తీవ్రంగా గాయపడిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికంగా బైక్ మెకానిక్ షాప్ నిర్వహిస్తున్న భేవర అప్పలస్వామి వద్దకు డోల రామకృష్ణ అనే రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి తన ద్విచక్ర వాహనాన్ని మరమ్మతుల కోసం తీసుకువచ్చాడు. బైక్ మరమ్మతులు పూర్తి చేసిన అనంతరం రిపేర్ చార్జీలు చెల్లించాలని అప్పలస్వామి కోరగా, ప్రస్తుతం తన వద్ద డబ్బులు లేవని, తరువాత చెల్లిస్తానని రామకృష్ణ తెలిపినట్లు సమాచారం. అయితే ఇప్పటికే బాకీ బిల్లు ఎక్కువగా ఉందని, ఈసారి అయినా చెల్లించి వెళ్లాలని మెకానిక్ పట్టుబట్టినట్లు తెలిసింది. ఈ క్రమంలో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుని ఘర్షణకు దారి తీసింది. ఘర్షణ సమయంలో షాప్‌లో ఉన్న రెంచ్‌తో రామకృష్ణ, అప్పలస్వామిపై దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడిలో అప్పలస్వామి తలకు తీవ్ర గాయం కావడంతో స్థానికులు ఆయనను వెంటనే పాతపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు టెక్కలి జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేశారు. ప్రస్తుతం ఆయన టెక్కలి ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. పోలీసుల సమాచారం ప్రకారం, ఇరువురి మధ్య జరిగిన ఘర్షణలో భేవర అప్పలస్వామి గాయపడినట్లు నిర్ధారించారు. ఘటనపై ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

# పాతపట్నం ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల లో

## ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభం

శ్రీకాకుళం/పాతపట్నం,(కింగ్ )

స్థానిక ఏ పి. మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల, పాతపట్నం లో 2026-27 విద్యా సంవత్సరమునకు ఇంటర్మీడియట్ . ఎం పి.సి/ బై పిసి/ఎం.ఈ.సి / సి. ఈ.సి గ్రూప్ ల లోఎంపిక కాబడిన విద్యార్థులు జాబితాను నోటీస్ బోర్డులో ప్రదర్శించినట్లు ప్రిన్సిపల్ కె. వి రత్నకుమారి తెలియజేశారు. అడ్మిషన్లు కొరకు సెలెక్ట్ అయిన విద్యార్థులు 10 వ తరగతి పాస్ సర్టిఫికెట్, ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్,స్టడీ సర్టిఫికేట్, విద్యార్థి, తల్లి, తండ్రి ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు, 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు,



కుల & ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, అన్ని 3 సెట్లు,సర్టిఫికెట్ ఫోల్డర్ కవర్ తీసుకుని తేదీ 06 -6-2026 నుండి 11-06-2026 వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాల కు హాజరై అడ్మిషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని, పూర్తి వివరాల కోసం ప్రిన్సిపల్ 8919820148 ను సంప్రదించవలసిందిగా సూచించారు.

# వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఇంటర్ మరియు 10వ తరగతి విద్యార్థులకు సన్మానం

ధోన్ ,(కింగ్ )

కళ్ళే శేషావలి శర్మ, శ్రీమతి కళ్ళే అనూరాధ వివాహ వార్షికోత్సవమం శుభ సందర్భముగా శ్రీ బ్రాహ్మణ గాయత్రి పీఠము నందు ఇంటర్ మొదటి సంవత్సరము, ద్వితీయ సంవత్సరము, 10వ తరగతి యందు ఉత్తీర్ణత సాధించిన బ్రాహ్మణ విద్యార్థిని,



విద్యార్థులకు ఈరోజు చిరు సత్కారం చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వేదమాత బ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షులు, కళారత్న శతావధాని శ్రీ గండ్లూరి దత్తాత్రేయ శర్మ గారి చేతుల మీదుగా చిన్నారులకు సత్కారము చేయడం జరిగినది, గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శ్రీ కళ్ళే శేషావలిశర్మ, శ్రీమతి కళ్ళే అనురాధ గార్లు ఈ కార్యక్రమమును నిర్వహించారు, కార్యక్రమమునందు అధ్యక్షులవారు నంద్యాల శంకర శర్మ గారు, ఉపాధ్యక్షులు నిడిగంటి సుబ్రహ్మణ్య శర్మగారు, నల్లూరి శ్రీధర్ భట్ గారు, రాజేశ్వరరావు గారు, రవికుమార్ గారు, ఆర్.ఎ. శాంతి గారు, శ్రీమతి సుధామణి గారు, కరణం సుధీంద్ర గారు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు, నల్లూరు శ్రీధర్ భట్ దంపతులు శ్రీ కళ్ళే శేషావలి శర్మ, శ్రీమతి కళ్ళే అనూరాధ దంపతులను ఘనంగా సన్మానించారు అలాగే నెల్లూరులో బ్రాహ్మణ ఘోష కార్యక్రమమునందు మన డోన్ వేదమాత బ్రాహ్మణ సంఘమునకు చెందిన ఆర్.ఎ. శాంతి గారికి సేవారత్న అవార్డును బహుకరించిన శుభ సందర్భముగా వేదమాత బ్రాహ్మణ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది, బ్రాహ్మణ సంఘం సభ్యులందరూ దంపతులకు మరియు అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించి ప్రతి బడిఈడు చిన్నారిని పాఠశాలలో చేర్పించాలి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ,(కింగ్ )

జిల్లాలో ఒక్క బడిఈడు చిన్నారి కూడా విద్యకు దూరం కాకుండా చూడడమే లక్ష్యంగా "బడి పిలుస్తోంది" కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి, పాఠశాల వెలుపల ఉన్న ప్రతి చిన్నారిని గుర్తించి పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో "బడి పిలుస్తోంది" కార్యక్రమం అమలుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ రాము నాయక్, డీఈఓ జనార్ధన్ రెడ్డి, ఐసీడీఎస్ పీడీ లీలావతి తదితరులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఐదేళ్లకు పైబడిన పిల్లల విభాగంలో మొత్తం 14 వేల మంది చిన్నారులను పాఠశాలల్లో చేర్చే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని తెలిపారు. ప్రస్తుతం 8,778 మంది పిల్లలు నమోదు కాగా, ఈ సంఖ్యను తక్షణమే 10 వేల మందికి పెంచేలా క్షేత్రస్థాయిలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 14,248 అడ్మిషన్ల లక్ష్యానికి గాను ప్రస్తుతం 8,778 అడ్మిషన్లు నమోదయ్యాయని, మిగిలిన లక్ష్యాన్ని త్వరితగతిన సాధించే దిశగా అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే రెండవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 1,31,974 అడ్మిషన్ల లక్ష్యానికి గాను 1,17,920 అడ్మిషన్లు పూర్తయ్యాయని, ప్రస్తుతం 89.33 శాతం నమోదైన ప్రవేశాలను 90 శాతానికి పైగా పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

మొదటి తరగతి అడ్మిషన్ల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించిన కలెక్టర్, పాఠశాలల్లో ఇంకా చేరని పిల్లలను ఇంటింటికీ వెళ్లి గుర్తించి ప్రవేశాలు కల్పించాలని ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఎల్‌కేజీ, యూకేజీ పూర్తి చేసి ఐదేళ్లు నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల మొదటి తరగతిలో చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. "బడి పిలుస్తోంది" కార్యక్రమాన్ని ప్రజా భాగస్వామ్యంతో విజయవంతం చేసి జిల్లాలో విద్యా నమోదు శాతాన్ని మరింత పెంచేందుకు అన్ని శాఖలు

# కూటమి ప్రభుత్వ వెన్నుపోటుకు రెండేళ్లు మోసాలు, నయవంచనపై పుస్తకం, పోస్టర్, కరపత్రాల ఆవిష్కరణ -వైసీపీ

నంద్యాల ,(కింగ్ )

తెలుగునాట ప్రజాస్వామ్యం నిలువునా వంచనకు గురైందా? అధికార పీఠం కోసం ఇచ్చిన హామీలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయా? నమ్మి ఓటేసిన రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన బహుమతి "వెన్నుపోటు" మాత్రమేనా? అవునంటోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ! నేడు నంద్యాల వేదికగా వైసీపీ జిల్లా కార్యాలయంలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల వైఫల్యాలపై వైసీపీ నేతలు జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే



కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మాజీ ఎమ్మెల్యే లు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, గంగుల బీజేంద్రనాథ్ రెడ్డి, సిఇసి మెంబర్ పి.పి నాగిరెడ్డి, శ్రీశైలం నియోజకవర్గ పరిశీలకుడు పి.పి మధుసూదన్ రెడ్డి, హాజరై వెన్నుపోటు రెండేళ్లు...కూటమి ప్రభుత్వ మోసాలపై పుస్తకం, వాల్ పోస్టర్, కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి యుద్ధభేరి మ్రోగించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో

జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి, శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 2 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలను నెరవేర్చలేదని, రాష్ట్ర ప్రజలను నయవంచన, మోసం చేసి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలను కల్పించలేదని నిరుద్యోగ బృతి మహిళలకు శ్రీనిధి పథకం అమలుకలేదని తల్లికి వందనం, రైతుభోరోసా వంటి పథకాలను పూర్తిస్థాయిలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించలేది, మొక్కజొన్న రైతులను నట్టేట ముంచారని, అలాగే జొన్నల కొనుగోలుకూడా అరకొరగా చేపట్టారని విమర్శించారు. ఎన్నికల సమయంలో మీడియా ప్రతినిధులకు మూడు బెడ్‌రూమ్‌ల ఇళ్లు ఉచితంగా ఇస్తామని నంద్యాల శ్రీనివాస్ సెంటర్‌లో ప్రకటించిన హామీని సైతం ప్రభుత్వం అమలు చేయలేదన్నారు.ప్రజలతో పాటు మీడియా ప్రతినిధులను కూడా మోసం చేసిన ప్రభుత్వం ఇదేనని విమర్శించారు .2029లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మీడియా ప్రతినిధుల సొంతింటి కలను సాకారం చేస్తారని చెప్పారు..!! "విజన్ కాదు.. వెన్నుపోటే టీడీపీ నైజం" అంటూ మండిపడ్డారు. అధికారంలోకి రాకముందు ఆకాశమే హద్దుగా హామీల వర్షం కురిపించారని, అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందన్నారు. టీడీపీ రెండేళ్ల వైఫల్యాలను ఎండగట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీడియా సమావేశాల్లో జగన్నామస్మరణ తప్ప రాష్ట్రంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రస్తావించలేదన్నారు. డైవర్ట్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. నంద్యాల నియోజకవర్గంలో సీనియర్ మంత్రి ఈ రెండేళ్ల పాలనలో నంద్యాలలో ఎటువంటి అభివృద్ధి చేపట్టలేదని, వైసీపీ అధికారంలో ఉన్న కాలంలో చేపట్టిన పనులను నేటికి పూర్తి చేయలేదని 6సార్లు మంత్రి పదవిలో ఉన్న సీనియర్ నాకయుడు నంద్యాల అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. నంద్యాలలో దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్సార్ విగ్రహాన్ని నడిబొడ్డులో సీసీ కెమెరాల మధ్య పట్టపగలు విగ్రహాన్ని ధ్వంసం చేస్తుంటే పోలీసు వ్యవస్థ పర్యవేక్షణలో ఉన్న కమాండ్ కంట్రోల్ రూంలో విధ్వంస దృశ్యాలను చూస్తూ ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఇది పోలీసు నిఘావైపల్యంగా భావిస్తున్నామన్నారు. ఒక పథకం ప్రకారం విగ్రహాన్ని ధ్వంసం చేసి వైసీపీ కార్యకర్త అని ముద్రవేసి పథక రచన చేశారని, టీడీపీ నాయకుల తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తి గురించిన వివరాలను ఫోటోలను ఘటన జరిగిన కొద్ది నిమిషాల్లో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం దారుణంగా ఉందన్నారు. ఆ వ్యక్తి పై పోలీసులు కఠిన చర్యలు చేపట్టకపోగా టీడీపీ వారు ఇచ్చిన స్క్రిప్ట్ ప్రకారం వ్యవహరించారని విమర్శించారు. మతిస్థిమితం లేదని ఒక సారి, వైసీపీ కార్యకర్త అని మరోసారి ఇలా వారు ఇష్టం వచ్చినట్లుగా పోలీసులు వంతపాడారని అన్నారు. తమకు నచ్చిన రీతిగా స్టేట్మెంట్ తీసుకొని బెయిలబుల్ కేసును నమోదు చేశారని పేర్కొన్నారు. కేవలం తమ అదినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు సంనయాన్ని పాటించమన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే విగ్రహధ్వంసం కుట్ర జరిగిందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు. కార్యక్రమంలో నంద్యాల నియోజకవర్గం పరిశీలకుడు సద్దల సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రటరీ శశికళ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్స్ రామలింగా రెడ్డి, సాయినాథ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దాల్మిల్ అమీర్, మేధావుల విభాగం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, జిల్లా అధికార ప్రతినిధి అనీల్ అమృతారాజ్, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ పురుషోత్తమ రెడ్డి, జిల్లా ఎస్టీ కార్యవర్గ సభ్యులు శంకర్ నాయక్, వైసీపీ నాయకులు లాల్ స్వామి, సాయిరాం రెడ్డి, కృష్ణ మోహన్, శ్రీకాంత్ రెడ్డి, మునయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు రాజకీయ పార్టీలు సహకరించాలి

## అర్హత కలిగిన పౌరునికి ఓటు హక్కు కలిగి ఉండాలి

## జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి






కర్నూలు కలెక్టరేట్, ,(కింగ్ )

కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఖ×=) కార్యక్రమాన్ని జిల్లా లో అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టడానికి రాజకీయ పార్టీలు సహకరించాలి అని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి పార్టీల ప్రతినిధులను కోరారు. సోమవారం సాయంకాలం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అమలు చేయడానికి అన్ని పార్టీల వారు సహకరించాలని తెలిపారు. ప్రతి అర్హత కలిగిన ఓటరుకు ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. మరణించిన, శాశ్వతంగా మారిన, నకిలీ మరియు పౌరులు కాని ఓటర్ల పేర్లను తొలగించడం ద్వారా, అర్హులైన పౌరులు వదిలివేయబడకుండా చూసుకోవడం ఓటర్ల జాబితాలు ఖచ్చితమైనవని తయారు చేసుకోవడం స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ యొక్క ముఖ్య లక్ష్యం అని తెలిపారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన చట్టపరమైన నిబంధనలు, విధానాలు, కాలపట్టికలు, కార్యాచరణపై రాజకీయ పార్టీల ప్రతినిధుల కు పూర్తి అవగాహన కల్పించారు . ఇప్పటికే అన్ని నియోజకవర్గాల్లో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులతో అవగాహన సమావేశాలు నిర్వహించారని తెలిపారు.ఎన్యూమరేషన్ ఫారం ముద్రణ, బీఎల్ఓ కిట్ల పంపిణీ ఈ-రోల్ ఫ్రీజ్ పూర్తయిన వెంటనే ఎన్యూమరేషన్ ఫార్మలను ఇంటింటికి ఇచ్చి తిరిగి వారి నుండి పూర్తిచేసినది తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. ఈ పని పూర్తి చేయడానికి బిఎల్వోలు అవసరమైతే మూడుసార్లు ఇంటికి వస్తారని తెలిపారు. ఓటరు తన ఓటు హక్కును ఎక్కడ నుండి వినియోగించుకోవాలి అన్న స్వేచ్ఛను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఓటరు అధికారికంగా తన దగ్గర ఉన్న 12 గుర్తింపు కార్డులకు సంబంధించి ఒక పత్రం ను సెల్ఫ్ అటే స్టేషన్ చేసి ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. 1987 లో జన్మించిన వారు ఒక కేటగిరి గా ,1987 నుండి 2004 వరకు రెండవ కేటగిరి గా, 2004 తర్వాత జన్మించిన వారు మూడవ కేటగిరీగా పరిగణించి అందుకు సంబంధించిన పత్రాలను అందజేయవలసి ఉంటుందని తెలిపారు. స్థానికంగా లేనివారి ఓటు హక్కును అన్ని విధాల పరీక్షించుకొని తొలగించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి తెలియజేశారు. రాజకీయ పార్టీలు తమ పార్టీ తరపున బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకొని వారి వివరాలు అందజేయాలని వారికి పార్టీ తరపున గుర్తింపు కార్డు ఉండాలని బిఎల్ఎ మరియు బిఎల్ఓ లు ఇద్దరు సమన్వయంతో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని అందుకు పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు.

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యాచరణ షెడ్యూల్ క్రింది విధంగా ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో భాగంగా ప్రిపరేషన్, ట్రైనింగ్, ప్రింటింగ్ తదితర కార్యక్రమాలు జూన్ 5వ తేదీ నుండి జూన్ 14వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాల సేకరణ చేపట్టే "హౌస్ టు హౌస్ వెరిఫికేషన్" కార్యక్రమం జూన్ 15వ తేదీ నుండి జూలై 14వ తేదీ వరకు కొనసాగుతుందని చెప్పారు. పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియ జూలై 14న పూర్తి చేయనున్నట్లు తెలిపారు. డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్‌ను జూలై 21న ప్రచురించనున్నట్లు వెల్లడించారు. జూలై 21 నుండి ఆగస్టు 20 వరకు క్లెయిమ్స్ అండ్ ఆబ్జెక్షన్స్ స్వీకరణ జరుగుతుందని, వాటి పరిష్కార ప్రక్రియ జూలై 21 నుండి సెప్టెంబర్ 18 వరకు కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను సెప్టెంబర్ 22న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి దశలో పారదర్శకత పాటిస్తూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం చేపట్టటం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

రాజకీయ పార్టీ ప్రతినిధుల అనుమానాలను జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో డీఆర్వో వెంకటనారాయణమ్మ, భారతీయ జనతా పార్టీ తరపున నాగరాజు , సాయి ప్రదీప్ , మాలతి , రామాంజనేయులు , జనసేన పార్టీ తరపున మంజునాథ్ , తెలుగుదేశం పార్టీ తరపున మధుబాబు నాయుడు , ఎల్.వి.ప్రసాద్ , రాజశేఖర్ రెడ్డి , వైఎస్ఆర్ సి పి తరపున షరీఫ్ , ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున బజార్అన్న , బహుజన సమాజ్ పార్టీ తరపున అరుణ్ కుమార్ నాగరాజు ఎలక్షన్స్ సెల్ సూపరింటెండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీలు, కుల వివక్షకు తావులేకుండా సమానత్వ సమాజ నిర్మాణానికి అధికారులు కృషి చేయాలి




## ప్రజల పట్ల సహానుభూతితో స్పందించి పిటిషన్లను సకాలంలో పరిష్కరించాలి- నంద్యాల, కర్నూలు జిల్లాలను అట్రాసిటీ రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం- ఎస్సీ వర్గాల సంక్షేమం, హక్కుల పరిరక్షణపై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

## అట్రాసిటీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ప్రతిపాదన- ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్

నంద్యాల ,(కింగ్ )

హౌ షెడ్యూల్డ్ కులాల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, కుల వివక్ష నిర్మూలన మరియు ఎస్సీ/ఎస్టీ చట్టాల సమర్థ అమలుపై అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్ అన్నారు. ప్రజల సమస్యల పట్ల సహానుభూతితో స్పందిస్తూ, పెండింగ్‌లో ఉన్న పిటిషన్లను సకాలంలో పరిష్కరించి బాధితులకు న్యాయం అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. మంగళవారం నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం, పీసీఆర్ యాక్ట్ అమలు, భూ సమస్యలు, రిజర్వేషన్ల అమలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ఆర్డీఓలు, డీఎస్పీలు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు మరియు జిల్లా అధికారులతో రాష్ట్ర ఎస్సీ కమిషన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఎస్సీ కమిషన్ కార్యదర్శి ఎస్. చిన్న రాముడు, కమిషన్ సభ్యులు మేకల భిక్షం, డా. పి. గౌతం రాజు, డీఆర్ఓ రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎస్సీ కమీషన్ ఛైర్మన్హౌజవహర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ కుల వివక్ష వివిధ రూపాల్లో కొనసాగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక సమానత్వం సాధించేందుకు ప్రభుత్వ యంత్రాంగం మరింత చొరవతో పనిచేయాలని సూచించారు. ప్రజల పట్ల సానుభూతి, సేవాభావం అధికారుల్లో ఉండాలని, "రేపటి పని ఈరోజే చేయి – ఈరోజు పని ఇప్పుడే చేయి" అనే సూత్రంతో విధులు నిర్వర్తించాలని కోరారు. నంద్యాల, కర్నూలు జిల్లాలను అట్రాసిటీ రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని, ఈ ప్రాంతంలో ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వేగంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

"జిల్లాలో మొత్తం 61 పిటిషన్లు అందగా, వాటిలో ఎస్సీ కమిషన్ కార్యదర్శికి 2, జిల్లా కలెక్టర్‌కు 47, జిల్లా ఎస్పీకి 11, నంద్యాల ఆర్డీఓకు 1 పిటిషన్ చొప్పున అందినట్లు తెలిపారు. అందిన పిటిషన్లలో కేవలం 11 కేసులకు మాత్రమే యాక్షన్ టేకెన్ రిపోర్టులు (ఖూ=లు) సమర్పించబడగా, మిగిలిన కేసులకు సంబంధించిన నివేదికలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు." కమిషన్ నుంచి వచ్చిన ప్రతి నోటీసుకు సకాలంలో స్పందించి ఏటీఆర్‌లు సమర్పించాలనిహౌ అధికారులను ఆదేశించారు. అవసరమైతే ప్రత్యేక అధికారిని నియమించి కమిషన్‌తో సమన్వయం కొనసాగించాలని సూచించారు. అట్రాసిటీలు కేవలం కుల వివక్ష రూపంలోనే కాకుండా భూమి, ఆర్థిక మోసాలు, సేవా సంబంధిత అంశాల్లో కూడా జరుగుతున్నాయని తెలిపారు. తప్పుడు కేసులు, వాస్తవ పరిస్థితులను నిర్ధారించేందుకు కమిషన్ తరపున ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీలను గ్రామాలకు పంపనున్నట్లు వెల్లడించారు. ప్రజల ముందు అధికారులు ఎల్లప్పుడూ సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు.హౌసమాజంలోని అట్టడుగు వర్గాలకు న్యాయం చేయడంలో అధికారులు చూపే నిబద్ధతే ప్రజల విశ్వాసాన్ని పెంచుతుందని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ/ఎస్టీ పీఓఏ చట్టం అమలు, భూ సమస్యల పరిష్కారం, రిజర్వేషన్ల అమలు, పీజీఆర్ఎస్ పిటిషన్ల పరిష్కారం, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నంద్యాల జిల్లాలో సుమారు 19.30 లక్షల జనాభా ఉండగా, అందులో 18 నుంచి 19 శాతం వరకు షెడ్యూల్డ్ కులాల జనాభా ఉన్నట్లు వివరించారు. జిల్లాలో 7 నియోజకవర్గాలు, 4 రెవెన్యూ డివిజన్లు, 30 మండలాలు, 6 అర్బన్ లోకల్ బాడీలు, 489 గ్రామ పంచాయతీలు ఉన్నాయని తెలిపారు. ఎస్సీ వర్గాల అభ్యున్నతి, సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసే దిశగా జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, నంద్యాల జిల్లాలో ఎస్సీలపై జరిగే నేరాల సంఖ్య గత రెండేళ్లతో పోలిస్తే గణనీయంగా తగ్గినట్లు తెలిపారు. 2024లో 117 కేసులు నమోదవగా, 2025లో 71 కేసులకు తగ్గాయని, 2026 ఏప్రిల్ 30 నాటికి కేవలం 8 కేసులు మాత్రమే నమోదయ్యాయని వివరించారు. శారీరక దాడులు, లైంగిక దాడుల కేసుల్లో కూడా స్పష్టమైన తగ్గుదల నమోదైందన్నారు. జిల్లాలో మొత్తం 46 అండర్ ఇన్వెస్టిగేషన్ (ఖ×) కేసులు ఉండగా, వాటిలో 31 కేసులకు చార్జ్‌షీట్లు దాఖలు చేసినట్లు తెలిపారు. మిగిలిన కేసులు సాక్షుల విచారణ, భూ రికార్డుల సేకరణ, కోర్టు స్టేలు తదితర కారణాలతో పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు.

పశుసంవర్ధక శాఖ ద్వారా జిల్లాలో ఎస్సీ లబ్ధిదారులకు మంజూరైన గోకులాల వివరాలను ఎస్సీ కమిషన్ ఛైర్మన్ అడిగి తెలుసుకున్నారు. గోకులాల ద్వారా పాడి రైతుల ఆదాయం పెరగడంతో పాటు వర్మీ కంపోస్ట్ తయారీ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

జిల్లాలో ఎస్సీ లబ్ధిదారులకు సీనియారిటీ జాబితా ప్రకారం ఇప్పటివరకు 46 బోరు కనెక్షన్లు మంజూరు చేసినట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ వివరించారు.

పదో తరగతి ఫలితాలపై సమీక్షిస్తూ, ఉత్తీర్ణత శాతం మరియు విద్యార్థుల సంఖ్యపై డీఈఓను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తెలుగు సబ్జెక్టులో ఎక్కువ మంది విద్యార్థులు విఫలమైన నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

రుద్రవరం మండలానికి చెందిన మధ్యాహ్న భోజన పథకం ఆయాకు ఐదు నెలలుగా వేతనం అందలేదన్న ఫిర్యాదుపై విచారణ జరిపారు. వేతనం బ్యాంకు ఖాతాలో జమ చేసినప్పటికీ ఉపసంహరించుకోలేదనే ఫిర్యాదుపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

హార్టికల్చర్, సూక్ష్మ నీటిపారుదల పథకాల కింద అవసరమైన గుంతల తవ్వకాలను ఉపాధి హామీ పథకం ద్వారా చేపడితే రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందని సూచించారు.

ఎస్ఆర్‌బీసీ కార్యాలయంలో కారుణ్య నియామకంలో చేరిన ఉద్యోగి సర్వీసు రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన వినతిపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

జిల్లాలోని 120 మత్స్యకార సంఘాల్లో ఎస్సీ సంఘాలు కేవలం మూడు మాత్రమే ఉన్నాయని, వారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా మరిన్ని సంఘాలకు అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఆర్టీసీ ఉద్యోగి ఎం. కరుణయ్యకు పదోన్నతి ఇచ్చినప్పటికీ పోస్టింగ్ ఇవ్వలేదన్న ఫిర్యాదుపై స్పందిస్తూ, తగిన చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఆర్ఎంను ఆదేశించారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కర్నూలులో క్రైస్తవుల భారీ ర్యాలీ

**కర్నూలు పాలము బాప్టిస్ట్ సంఘముల సమాజం ఆధ్వర్యంలో క్రైస్తవుల భారీ ర్యాలీ**

**మద్దతు తెలిపిన బీఎస్పీ.**


**కర్నూలు జిల్లా ఇంచార్జి గాడి అరుణ్ కుమార్**

కర్నూల్ కలెక్టరేట్,,(కింగ్ )







దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఎస్ జయ కాంత్ క్రిస్టియన్, ఎ ప్రభుదాస్, గాడి అరుణ్ కుమార్ లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును డిమాండ్ చేశారు. ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ప్రభుత్వాన్ని కోరారు. నిన్న సోమవారం క్రైస్తవ నాయకులు విశ్వాసులు కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం డిఆర్ఓ గారిని కార్యాలయంలో కలసి వినతిపత్రం సమర్పించారు.

అనంతరం అరుణ్ కుమార్ గారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరునికి సమానత్వ హక్కు (ఆర్టికల్ 14), వివక్షకు వ్యతిరేక రక్షణ (ఆర్టికల్ 15), మరియు మత స్వేచ్ఛ (ఆర్టికల్ 25) కల్పించబడినవి. అయినప్పటికీ, 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం ఎస్సీ హోదా కేవలం హిందూ మతానికి మాత్రమే పరిమితం చేయబడటం వల్ల, క్రైస్తవ మతం స్వీకరించిన దళితులు ఈ హక్కులను కోల్పోతున్నారు. మత మార్పిడి చేసినప్పటికీ దళితుల సామాజిక, ఆర్థిక పరిస్థితుల్లో పెద్దగా మార్పు ఉండకపోయినా, వారికి లభించే రిజర్వేషన్లు మరియు ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు నిలిపివేయబడటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. ఇది ఆర్టికల్ 14, 15 ప్రకారం సమానత్వ హక్కులకు భంగం కలిగించడమే కాకుండా, ఆర్టికల్ 25 ప్రకారం మత స్వేచ్ఛను కూడా పరిమితం చేస్తోంది.

అందువల్ల, మా వినతులు క్రింది విధంగా ఉన్నాయి:

1. 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ను సవరణ చేసి, దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదా కల్పించేందుకు ప్రభుత్వానికి సిఫార్సు చేయగలరు.
2. మత స్వేచ్ఛను గౌరవిస్తూ, మత మార్పిడి చేసిన దళితులపై ఉన్న వివక్షను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి.
3. ఈ అంశంపై రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలకు నివేదిక పంపించి, తగిన విధాన మార్పులకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

మతం మారినంత మాత్రాన పేదరికం పోయి ధనవం తులు కారని, దళితులు క్రైస్తవులుగా మారితే రిజర్వేషన్ ను వదులుకునేటంత హోదాకు రారన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని న్యాయం చేయాలని కోరారు.

# నేర నియంత్రణ , ప్రజల భద్రతే లక్ష్యం.

## రాత్రి వేళల్లో కొనసాగుతున్న విజిబుల్ పోలీసింగ్ .

క్రైమ్ కర్నూలు : ,(కింగ్ )





రహదారి ప్రమాదాల నివారణకు "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమం కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా కొనసాగిస్తున్నారు.

ఈ కార్యక్రమం ద్వారా నేరాల నియంత్రణకు అనుమానాస్పద వాహనాలను తనిఖీలు చేపడుతున్నారు .

కర్నూలు, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆదోని సబ్ డివిజన్ లలో విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు.

కర్నూలు నగరంలో కర్నూల్ తాలూకా సిఐ తేజ మూర్తి ఆధ్వర్యంలో బ్లూ కోల్ట్స్ బృందాలు, క్యూఆర్టీ పోలీసు బృందాలు పాల్గొని కట్టుదిట్టంగా విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు.

డ్రంక్ & డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.

రహదారి ప్రమాదాల నివారణకు "స్టాప్, ఉ

ఖ21:06, 02/06/2026ర +91 85005 31408: ప్రపంచ క్లబ్‌ఫుట్ దినోత్సవం అవగాహన కార్యక్రమం...

కింగ్ హాస్పిటల్ : కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రపంచ క్లబ్‌ఫుట్ దినోత్సవం (ఔశీతీశ్రీ‌ఏ జశ్రీబఎటశీశీ ఱుఎ) సందర్భంగా అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

కార్యక్రమ ప్రారంభంలో డాక్టర్ కె. వెంకటేశ్వర్లు గారు ప్రపంచ క్లబ్‌ఫుట్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ :-

క్లబ్‌ఫుట్ అనేది పుట్టుకతో వచ్చే పాదాల వైకల్యం అయినప్పటికీ, సరైన సమయంలో చికిత్స ప్రారంభిస్తే పూర్తిగా సరిచేయవచ్చని తెలిపారు. క్యూర్ ఇండియా సహకారంతో క్లబ్‌ఫుట్ చిన్నారులకు చికిత్స పూర్తిగా ఉచితంగా అందించబడుతోందని, చికిత్స అనంతరం అవసరమైన ప్రత్యేక క్లబ్‌ఫుట్ షూస్ (దీత్తీఝఎవం) కూడా ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు.

తల్లిదండ్రులు చిన్నారుల్లో ఈ సమస్యను ముందుగానే గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని, అవగాహన పెంపొందించడం ద్వారా క్లబ్‌ఫుట్ బాధిత చిన్నారులు సాధారణ జీవితాన్ని గడపగలరని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు (ఆర్థోపెడిక్స్ విభాగాధిపతి), డాక్టర్ సృజన (పీడియాట్రిషియన్, ఐజు×జ), రెష్మా (క్యూర్ ఇండియా ప్రతినిధి), అసోసియేట్స్ మరియు పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ షాపులకు వేలంపాట నిర్వహించండి

**షాపుల ఎదుట ఆక్రమణలు తొలగించాలి**

**- మొండి బకాయిలు చెల్లించకపోతే సీజ్ చేయండి**

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

నగరు పాలక సంస్థ ,(కింగ్ )






నగరపాలక సంస్థకు చెందిన షాపింగ్ కాంప్లెక్స్‌లలో ఖాళీగా ఉన్న దుకాణాలకు వెంటనే వేలంపాటలు నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన రెవెన్యూ విభాగ అధికారులతో కలిసి పెద్ద మార్కెట్, కొండారెడ్డి బురుజు, కంట్రోల్ రూం, మద్దూర్‌నగర్, వినాయకఘాట్, గాంధీనగర్, సి.క్యాంపు ప్రాంతాల్లోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లను పరిశీలించారు.

25 సంవత్సరాల లీజు కాలం పూర్తయిన మున్సిపల్ షాపులకు వెంటనే వేలంపాటలు నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు. లీజుదారులు రహదారులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలు, ఇతర ఆక్రమణలను పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల సమన్వయంతో తొలగించాలని సూచించారు.

దీర్ఘకాలంగా అద్దె బకాయిలు చెల్లించని లీజుదారుల షాపులను సీజ్ చేయాలని ఆదేశించారు. 25 సంవత్సరాల లీజు కాలం ముగిసిన అనంతరం వేలంపాటల నిర్వహణలో జాప్యం జరిగిన నేపథ్యంలో, అదనంగా షాపులను వినియోగించిన కాలానికి సంబంధించిన అద్దెను కూడా వసూలు చేయాలని స్పష్టం చేశారు. వేలంపాట ద్వారా షాపులు కేటాయించుకున్నప్పటికీ వాటిని స్వాధీనం చేసుకోకుండా, అద్దెలు చెల్లించకుండా ఉన్న లీజుదారులకు నోటీసులు జారీ చేసి, తిరిగి వేలంపాట నిర్వహించాలని ఆదేశించారు. మున్సిపల్ ఆస్తుల పరిరక్షణతో పాటు ఆదాయ వృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్ రెడ్డి, ఆర్వోలు జునైద్, స్వర్ణలత, వాజిద్, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ యూనివర్సిటీ వార్షిక స్నాతకోత్సవంలో గోల్డ్ మెడల్స్ తో మెరిసిన పీజీ, యూజీ వైద్యులు...

కర్నూలు హాస్పిటల్,,(కింగ్ )




ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ 29, 30వ వార్షిక స్నాతకోత్సవంలో కర్నూల్ మెడికల్ కాలేజీకి చెందిన పీజీ,యూజీ వైద్యులు గోల్డ్ మెడల్స్ తో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచడం జరిగింది. ఈ వార్షికోత్సవాలు మంగళవారం నాడు విజయవాడ నందలి తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ మరియు యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది. ఈ స్నాతకోత్సవంలో డా. జూకూరి సంజీవ్ కుమార్ రాష్ట్రస్థాయిలో బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ ఇన్ న్యూరో సర్జరీ కి గాను ప్రొఫెసర్ ఎంఆర్సి నాయుడు గోల్డ్ మెడల్ అవార్డు, డాక్టర్ మహేష్,డా.సాయి శంకర్ వినోద్ లు డిఎం కార్డియాలజీలో డా.శేషగిరిరావు మెమోరియల్ గోల్డ్ మెడల్ అవార్డు, డాక్టర్ బిలాల్ మొహిద్దిన్ షేక్ కు గ్యాస్ట్రోఎంటరాలజీలో పి గోపాలకృష్ణ గోల్డ్ మెడల్ అవార్డు, డా. నజ్మా కు బెస్ట్ ఉమెన్స్ స్టూడెంట్, హైయెస్ట్ మార్క్స్ ఇన్ ఎం ఎస్ ఈ ఎన్ టి కు గాను డాక్టర్ వెంకట చంద్ర చార్యులు మెమోరియల్ గోల్డ్ మెడల్ అవార్డు,డా.తిలక్ మెమోరియల్ గోల్డ్ మెడల్, ఏవో సి అవార్డ్,ఈ ఎఫ్ డేస్మాండ్ అవార్డు, డా సాయి హరికృష్ణకు ఎండి జనరల్ మెడిసిన్ లో బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ గాను శ్రీపాద లక్ష్మీనారాయణ మూర్తి మెమోరియల్ గోల్డ్ మెడల్ అవార్డు, డాక్టర్ బి పురుషోత్తం రావ్ గోల్డ్ మెడ అవార్డు,డా. చంద్ర సింధు ప్రియా ఎమ్మెస్ ఆప్తాలమాలజీ విభాగంలో డాక్టర్ బి కే రాజు సిల్వర్ మెడల్, అదేవిధంగా యూజీ విభాగంలో కర్నూలు మెడికల్ కాలేజీకి చెందిన వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరి చరణ్ కుమార్తె డాక్టర్ పెరిగెల నమ్రత బెస్ట్ స్టేట్ అవుట్ గోయింగ్ ఉమెన్ స్టూడెంట్ (ఫస్ట్ ఇయర్ నుంచి ఫైనలియర్ ) గాను డాక్టర్ పాలెపు సావిత్రి మెమోరియల్ అవార్డు, బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ ఫైనల్ ఎంబిబిఎస్ స్టేట్ వైడ్ కు గాను డాక్టర్ కేవన్ రావు గోల్డ్ మెడల్ అవార్డు, మెడిసిన్ సబ్జెక్టులో ఫైనల్ ఎంబిబిఎస్ లో స్టేట్ ఫస్ట్ సాధించినందుకు డాక్టర్ టి. సాంబమూర్తి గోల్డ్ మెడల్ అవార్డు, ఫైనల్ ఎంబిబిఎస్ లో బెస్ట్ ఔట్గోయింగ్ స్టూడెంట్ సాధించినందుకు డాక్టర్ కావూరి హైమావతి చలపతిరావు అవార్డు, యుజీ లో మెడిసిన్ సబ్జెక్టులో స్టేట్ వైడ్ అత్యధిక మార్కులు సాధించినందుకు డాక్టర్ శ్రీనివాసన్ మెమోరియల్ గోల్డ్ మెడల్ అవార్డు, అదేవిధంగా అప్తాలమాలజీ ప్రొఫెసర్ కేఎల్ఎం రాజకుమార్తె డా. కంచి జయశ్రీ వైష్ణవి వర్మకు ఇఎన్ టి సబ్జెక్ట్ లో రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించినందుకు డాక్టర్ పిఎన్ రావు డాక్టర్ సత్యమూర్తి అవార్డులను అందుకోవడం జరిగింది. డాక్టర్ నమ్రత ప్రస్తుతం ఎయిమ్స్ న్యూఢిల్లీలో ఎండి పీడియాట్రిక్స్ చదువుతున్నది. పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్ కావాలన్నది తన కోరిక అని తెలిపారు. యూనివర్సిటీ స్నాతకవసరంలో ఉత్తమ కనపర్చి మంచి అవార్డులు సాధించిన విద్యార్థులకు అడిషనల్ డీఎంఈ కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ అభినందనలు తెలిపారు.

# దళిత క్రిస్టియన్ లకు ఎస్సీ హోదా కల్పించాలని ర్యాలీ.

కర్నూల్,(కింగ్ )







దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కర్నూలు లో దళిత క్రైస్తవులు ఆత్మ గౌరవ ర్యాలీ చేశారు. క్రైస్తవ జేఏసీ నాయకులు జయకాంత్ క్రిష్టియన్ ఆధ్వర్యంలో కోల్స్ కళాశాల నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేశారు. ఈకార్యక్రమానికి జీసస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు జీ. రవికుమార్ సంఘీభావం తెలిపి ర్యాలీ లో పాల్గొన్నారు.

దళితులు మతం మారితే కులం పోదని వివక్షత కొనసాగుతుందని జయకాంత్ క్రిష్టియన్ తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెంటనే స్పందించి పార్లమెంట్ లో చట్టబద్ధత కల్పించి 1950 రాష్ట్రపతి ఆర్డినెన్స్ సవరణ చేయాలని కోరారు. ఎస్సీ లు మతం మారినా ఎస్సీలుగానే గుర్తించేంత వరకు పోరాటం ఆగదని వారు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రిష్టియన్ల సమస్యలు పరిష్కారం చేయాలని రవికుమార్ కోరారు. ఈకార్యక్రమంలో జయకాంత్ క్రిష్టియన్. పాస్టర్.జీ. రవికుమార్.

"This newspaper/periodical is published by KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH from D. NO. 24-11/2-14, LANKAVARI VEEDHI, BHAVAJIPETA, 4TH LINE, NEAR MAHALAXMIGUDI, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520003.on behalf of KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by PETTA VENKATA SURYANARAYANA at SREE SESHASAI ENTERPRISES. 3-88, CHANDRA THEATRE, MAIN ROAD, GOSALA, KRISHNA, ANDHRA PRADESH - 521151."